సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు



# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 17 నవంబరు 2022 గురువారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 266



## కర్నూలు జిల్లాలో
# ఉప్పొంగిన జనసంద్రం

## ఇప్పుడు ఎవరిని ఉరేయాలి జగన్‌రెడ్డీ?

5,6

## డిల్లీ లిక్కర్ స్కామ్ వెనుక ఏ1, ఏ2లే...

# ముసుగు దొంగలు

- గెట్ సెట్ గో ఫ్లయిట్ల ద్వారానే డిల్లీకి దొంగడబ్బు!
- ఎ1, ఎ2 పర్యటనలకు ఆ సంస్థ ద్వారానే విమానాలు!
- ఎవరెవరు ప్రయాణించారో వివరాలు కోరి ఈడి
- తాజా పరిణామాలతో తాడేపల్లి ప్యాలెస్ లో కలవరం
- నీ నిర్వాకం వల్లే ఇదంతా అంటూ ఎ2పై ఎ1 నిప్పులు



4

# మహాపురుషుడి మైలురాళ్లు



## మొదటి స్క్రీన్ టెస్ట్

21 మే 1947న శోభనాచల స్టూడియోలో ఎల్.వి.ప్రసాద్‌గారికి మొదటి స్క్రీన్ టెస్ట్ ఇచ్చిన అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



### దృశ్య, శ్రవణ పథకం

18,081 పాఠశాలల్లో టీవీలు; 7,000 పాఠశాలలకు వి.సి.పి.లు; 48,485 పాఠశాలలకు ఆర్.సి.పి.లు సమకూర్చి నాడే బోధనలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్



తెలుగుదేశం నాయకులే కాదు,
ప్రతి కార్యకర్తా ప్రజల మన్ననలు పొందాలి
#100YearsOfNTR #NTRLivesOn




ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు
ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?
131
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
FAIL
ప్రభుత్వ ఉద్యోగులు
పెన్షనర్స్ సమస్యల పరిష్కారానికి ప్రతి జిల్లాలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తాం.
నేడు
విశ్రాంత ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలు - సక్రమంగా అందని పెన్షన్లు - ఒక్క హామీ కూడా అమలు చేయలేదు.
ఉద్యోగులను నిట్టనిలువునా వంచించిన జగన్‌రెడ్డి

## డిల్లీ లిక్కర్ స్కామ్ వెనుక ఏ1, ఏ2లే...

# ముసుగు దొంగలు

- గెట్ సెట్ గో ఫ్లయిట్ల ద్వారా... గప్ చుప్‌గా డిల్లీకి దొంగడబ్బు!
- ఎ1, ఎ2 పర్యటనలకు ఆ సంస్థ ద్వారానే విమానాలు!
- ఎవరెవరు ప్రయాణించారో వివరాలు కోరి ఈడి
- తాజా పరిణామాలతో తాడేపల్లి ప్యాలెస్ లో కలవరం
- నీ నిర్వాకం వల్లే ఇదంతా అంటూ ఎ2పై ఎ1 నిప్పులు



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - న్యూఢిల్లీ)

డిల్లీ లిక్కర్ కుంభకోణంలో అసలు దొంగలైన ఎ1,ఎ2ల పాత్ర ఒక్కొక్కటిగా బయటకు వస్తోంది. లిక్కర్ స్కామ్‌లో సూత్రధారిగా ఉన్న శరత్ చంద్రారెడ్డి రెండో భార్య కనేకా రెడ్డికి చెందిన జెట్ సెట్ గో ఎయిర్ లైన్స్ ద్వారా భారీఎత్తున నగదు డిల్లీతోపాటు దేశంలోని ఇతర ప్రాంతాలకు తరలించి నట్లు ఈడికి ఆధారాలు లభించాయి. ఎ1 జగన్, ఎ2 విజయ సాయిరెడ్డిలు తమ పర్యటనల కోసం జెట్ సెట్‌గో కు చెందిన చార్టర్డ్ ఫ్లయిట్‌లనే వినియోగిస్తూ వస్తున్నారు. కనేకారెడ్డికి చెందిన జెట్ సెట్ గో విమానాల్లోనే రాజకీయ ప్రముఖులు ప్రయాణించినట్లు వారికి కీలకమైన సమాచారం లభించింది. ఇంకేముంది... దాదాపు డిల్లీ లిక్కర్ స్కామ్ వెనుక ఎవరున్నారో దాదాపు తేలిపోయింది.పూర్తి సమాచారం అందిన వెంటనే ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో త్వరలోనే సంచలనాలు వెలుగులోకి రానున్నాయి. ఇప్పటికే దర్యాప్తు సంస్థల వద్ద అత్యంత కీలక ఆధారాలు ఉన్నాయి. అతి త్వరలోనే ఎపికి చెందిన ప్రముఖుల అరెస్టులు తథ్యమనే టాక్ డిల్లీలో మారుమోగుతోంది. బేగంపేట ఎయిర్ పోర్టులో స్క్రీనింగ్ లేకపోవడం, ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ చేతిలో ఎయిర్ పోర్ట్ ఉండడంతో నేరుగా రన్ వే పైకి వివిపిల ముసుగులో వాహనాల్లో భారీగా నగదును తరలించినట్లు విశ్వసనీయ సమాచారం. డిల్లీ లిక్కర్ స్కామ్‌కు సంబంధించి తాజా పరిణామాలతో తాడేపల్లి ప్యాలెస్‌లో కలకలం చెలరేగింది. విశ్వస నీయ సమాచారం ప్రకారం వ్యవహారం టివిల్లో వచ్చిన వెంటనే సిఎం జగన్ రెడ్డి ఎ2 కి ఫోన్ చేసి నిప్పులు చెరిగినట్లు సమాచారం. రెండోకంటికి తెలియకుండా, మనచేతికి మట్టి అంటకుండా గోప్యంగా చేయాల్సిన వ్యవహారంలో నేరుగా తలదూర్చి పీకల్లోతున ఇరికించేశావ్, ఈడి కఠిన నిర్ణయాలు తీసుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించినట్లు విశ్వసనీయ సమాచారం.

### ఎవరీ కనేకా టేక్రివాల్?

మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌కు చెందిన కనేకా టేక్రివాల్‌ను ఎ2 విజయసాయిరెడ్డి అల్లుడు సోదరుడు శరత్ చంద్రారెడ్డి శరత్‌చంద్రారెడ్డి ఈ ఏడాది జులైలో రెండో వివాహం చేసుకున్నారు. అప్పటినుంచి ఆమె తమపేరును సైతం కనేకారెడ్డిగా మార్చుకుంది. ఈమె నడుపుతున్న జెట్ సెట్ గో రాకపోకలు, అందులో ప్రయాణిస్తున్న వ్యక్తులపై అనుమానం రావడంతో ఎన్



ఫోర్స్ మెంట్ డైరక్టర్ ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు(ఎఎఐ)కి లేఖ రాసింది. దీంతో బేగంపేట ఎయిర్ పోర్టుకు ప్రైవేటు జెట్ ల రాకపోకలను సైతం నిలిపివేశారు. తీగలాగితే డొంక కదిలింది. ఎ2 విజయసాయిరెడ్డి ప్రైవేటు పర్యటనలతోపాటు ఎ1 జగన్ విదేశీ పర్యటనలకు సైతం జెట్ సెట్ గో సంస్థ ప్రత్యేక విమానాలను సమకూర్చింది. ఇండియా పసిఫిక్ యావియేషన్ అనే సంస్థను కనేకా రెడ్డి టేకోవర్ చేసి జెట్ సెట్ గో పేరుమార్చారు. ఈమె సంస్థ ద్వారా సమకూర్చిన దేశంలోని ఇతర ప్రముఖ జెట్ సంస్థలకంటే అధికమొత్తంలో అద్దెలు చెల్లించారు. జెట్ సెట్ గో హైర్ చేసిన చార్టర్డ్ ఫ్లయిట్ల ద్వారా డిల్లీ, ఇతర ప్రాంతాలకు హవాలా డబ్బు సరఫరా చేసినట్లు సమాచారం. ఇందులో ప్రయాణించిన రాజకీయ ప్రముఖులు, లిక్కర్ స్కామ్ లో వారి పాత్రపై నిగ్గుతేల్చే పనిలో ఈడి అధికారులు నిమగ్నమయ్యారు.

## రాకపోకల సమాచారమివ్వాలని ఈడి అధికారుల లేఖ

డిల్లీ లిక్కర్ కుంభకోణం వెనుక ఎ1, ఎ2లే కీలక పాత్ర వహించారని కొద్దిరోజుల క్రితం 'చైతన్య రథం' ప్రత్యేక కథనాన్ని ప్రచురించిన విషయం విదితమే. చైతన్యరథంలో కథనం ప్రచురితమయ్యాక ఎ2 విజయసాయిరెడ్డి కలుగులోనుంచి బయటకు వచ్చి తన స్వరాన్ని పెంచినపుడే మా అనుమానం మరింత బలపడింది. చివరకు అదే నిజమైంది. గతనెల 17వ తేదీన ఎయిర్‌పోర్టు అథారిటీ చైర్మన్‌కు ఈడి డిప్యూటీ డైరక్టర్ రాబిన్ గుప్తా రాసిన లేఖ తాజాగా వెలుగులోకి వచ్చింది. డిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్టయిన శరత్ చంద్రారెడ్డి భార్య భార్య కనికా టేక్రివాల్ అలియాస్ కనేకారెడ్డి నడుపుతున్న జెట్‌సెట్ గో విమాన యాన సంస్థ వివరాలు, ప్రత్యేక సర్వీసుల రాకపోకలపై వివరాలు ఇవ్వాలని ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు ఈడి లేఖ రాసింది. కనికా సిఇఓగా నిర్వహిస్తున్న జెట్ సెట్ గో సంస్థ ఏర్పాటైనప్పటినుంచి లేఖ రాసిన తేదీ వరకు నడిపిన అన్ని చార్టర్డ్ విమానాల వివరాలు, ఆ ప్రత్యేక విమానాల్లో ప్రయాణించిన వారి వివరాలు, విమాన మేనేజర్ల జాబితా అందించాలని ఈడి లేఖలో పేర్కొంది. తాము అడిగిన సమాచారానికి సంబంధించిన అన్నిరకాల డాక్యుమెంట్లు పంపాలని స్పష్టం చేసింది. పిఎంఎల్ ఎ (PREVENTION OF MONEY LAUNDERING ACT -- 2002) చట్టం ప్రకారం జరుగుతున్న విచారణలో భాగంగా ఈ వివరాలు కోరుతున్నట్లు ఈడి డిప్యూటీ డైరక్టర్ లేఖలో పేర్కొన్నారు.

# ఇప్పుడు ఎవరిని ఉరేయాలి జగన్‌రెడ్డీ?

- బాబాయ్‌ని చంపిన నరహంతకుడు
- మాఫియా ప్రభుత్వాన్ని నడుపుతున్న జగన్
- మీ నాన్న, తాతలకే భయపడలా... నువ్వొక లెక్కా?
- ప్రత్తికొండకు రోడ్డేయలేనోడు 3రాజధానులు కడతాడా?
- రాజకీయ వ్యాపారి జగన్ రెడ్డి...
- రాష్ట్రంలో మద్యం కంపెనీలన్నీ ఆయనవే!
- ప్రత్తికొండ రోడ్ షోలో నిప్పులు చెరిగిన చంద్రబాబునాయుడు



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - కర్నూలు)

మాటతప్పిన ముఖ్యమంత్రిని నడిరోడ్డుపై కాల్చిపారేయాలి, ఉరితీయాలని ప్రతిపక్షంలో ఉన్నపుడు ప్రగల్భాలు పలికిన నేటి సిఎం జగన్‌రెడ్డిని ఏంచేయాలో ప్రజలే చెప్పాలని తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు ప్రజలను ప్రశ్నించారు. మూడురోజుల పర్యటనలో భాగంగా కర్నూలు జిల్లాకు వెళ్లిన చంద్రబాబునాయుడుకు అడుగడుగునా జనం నీరాజనాలు పట్టారు. కర్నూలు ఎయిర్ పోర్టునుంచి ప్రారంభమైన చంద్రబాబు పర్యటన పత్తికొండలో సభకు చేరేసరికి రాత్రి 9.30గంటలైంది. నిర్ణీత సమయానికంటే నాలుగు గంటల ఆలస్యంగా చంద్రబాబునాయుడు ప్రత్తికొండ చేరుకున్నప్పటికీ వేలాదిమంది ప్రజలు ఆయన కోసం వేచిచూశారు. ప్రత్తికొండ రోడ్ షో అనంతరం సభలో చంద్రబాబునాయుడు మాట్లాడుతూ... అధికారంకోసం సొంత బాబాయ్‌ని హతమార్చిన నరహంతకుడు జగన్‌రెడ్డి అంటూ నిప్పులు చెరిగారు. నందిగామలో నాపైన, విశాఖలో పవన్ కళ్యాణ్‌పైన జగన్‌రెడ్డి పేటిఎం బ్యాచ్ దాడులకు దిగి అరాచకం సృష్టించారు, నేను ఈ రోజు మీటింగ్ కు వస్తున్నానని తెలిసి చెడగొట్టే ప్రయత్నం చేశారు. పత్తికొండ ఎమ్మెల్యే పేటిఎం బ్యాచ్‌ను పంపారు, జగన్ నాన్నను... వాళ్ల నాన్నను కూడా చూశా... ఆకురౌడీలకు భయపడతానా అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్‌రెడ్డి అరాచకాలను ప్రశ్నించిన టివి 5 మూర్తి వంటివారిపై జర్నలిస్టులపైనా కేసులు పెడుతున్నాడు. ఈ రాష్ట్రంలో ఎవరికి అన్యాయం జరిగినా నేనే ముందుంటా. ప్రజాస్వామ్యాన్ని కాపాడటం నా బాధ్యత అని అన్నారు. ప్రత్తికొండ రోడ్‌షోలో చంద్రబాబునాయుడు ఏమన్నారో ఆయన మాటల్లోనే...!

## తప్పుడు పోలీసులను జగన్ కాపాడలేరు!

తుగ్లక్ పాలనవల్ల రాష్ట్ర ప్రజల జీవితాలన్నీ నాశనమయ్యాయి. కడపలో స్టీల్ ప్లాంట్ కట్టలేని సిఎం మూడు రాజధానులు కడతారా? సిఐడి ఉన్నది అక్రమ కేసులు పెట్టడానికా? నాడు బకాసురుడిని అంతం చేసిన భీముడిలా... రాష్ట్రంలో భూ బకాసురులను, జగన్‌రెడ్డిని జనమే కట్టడి చెయ్యాలి. పత్తి కొండ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో భారీఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇసుక దందాను ప్రశ్నించిన వారిపై ఎమ్మెల్యే కేసులు పెట్టిస్తున్నారు. నేను ధర్మం కోసం పోరాడుతున్నా...ఈ చోటామోటా నాయకులకు భయపడను. నిబంధనలు పాటించని పోలీసులను జగన్ రెడ్డి కూడా కాపాడలేరు.

## నేను జగన్ లా ఆలోచిస్తే ఏమయ్యేది?

నేను జగన్ మాదిరి ఆనాడు ఆలోచిస్తే హైదరాబాద్ అభివృద్ధి చెందేదా? పాతికేళ్లక్రితం పుట్టిన, పుట్టబోయే పిల్లలకోసం ఆలోచించా. నా ముందుచూపు వల్లే ఈరోజు పిల్లలకు బ్రహ్మాండమైన ఉద్యోగాలు వచ్చాయి. ఆడపడుచులు ఇబ్బందుల్లో ఉన్నారని, వారి ఆత్మగౌరవం పెంచడానికి డ్వాక్రా సంఘాలు ప్రవేశపెట్టా. ఇటీవల విశాఖపట్నం వచ్చిన ప్రధాని మోడీ బిజెపినేతలతో చంద్రబాబు డ్వాక్రాసంఘాలు దేశానికే ఆదర్శమయ్యాయని చెప్పాడు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది. పత్తికొండలో టమాటా రోడ్డుపై పారబోసే పరిస్థితి వచ్చింది. నకిలీ విత్తనాలతో పత్తిరైతులు నష్టపోయారు. జగన్ ఒక్కరైతును పరామర్శించాడా... ఒక్క పొలానికి వచ్చాడా? మీలో చైతన్యం తేవడానికి ఇక్కడికి వచ్చాను. జగన్ ఇచ్చేది గోరంత...దోచేది కొండంత. అన్నిధరలు పెరిగాయి.. ప్రజలపై పన్నులు పెరిగాయి. ప్రతిఏటా ఒక్కో కుటుంబంపై లక్షభారం మోపుతున్నాడు ఈ ముఖ్యమంత్రి.

## ఫిట్‌గా ఉన్నా... రాష్ట్రాన్ని బాగు చేసి చూపిస్తా!

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నేతృత్వంలోని జె-గ్యాంగ్ నాపై చెప్పడానికి ఏమీ లేక వయసును ప్రస్తావిస్తూ తప్పుడు ప్రచారంచేస్తున్నారు.నేను ఫిట్‌గానే ఉన్నా... ఈ రాష్ట్రాన్ని దుర్మార్గుల చెరనుంచి విడిపించి బాగుచేసి చూపిస్తా. తెలుగు మహిళలంటే నా తోబుట్టువులు. ఆడపిల్లలకు కాలేజీల్లో 33 శాతం రిజర్వేషన్లు పెట్టాను. రాష్ట్రం విడిపోయిన సమయంలో నన్ను గెలిపిస్తే...రాత్రింబవళ్లు పని చేశాను. 2029లో ఎపి దేశంలో నెంబర్‌వన్ రాష్ట్రంగా ఉండాలి అని ప్రయత్నించాను. అయితే జగన్‌కు ఇచ్చిన ఒక్కచాన్స్‌తో అంతా రివర్స్‌లో పోతుంది.జగన్‌రెడ్డి 42 నెలల హయాంలో యువతకు ఒక్క ఉద్యోగం వచ్చిందా? టిడిపి హయాంలో 16 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. అవి కార్యరూపం దాలిస్తే 30లక్షల ఉద్యోగాలు వచ్చేవి. అప్పటికే 6లక్షల ఉద్యోగాలు వచ్చాయి.కర్నూలులో ఎయిర్‌పోర్ట్ తెచ్చాను. జిల్లాలో సీడ్‌పార్క్ తెచ్చాను. అనంతపురంలో కియా మోటార్స్ సహా సీమలో అనేక పరిశ్రమలు తెచ్చాను. టిడిపి అధికారంలో ఉండి ఉంటే కడపలో స్టీల్ ప్లాంట్ కూడా వచ్చేది.

## రాజకీయ వ్యాపారి జగన్

ముఖ్యమంత్రి జగన్ రాజకీయవ్యాపారస్తుడు. రాష్ట్రంలో మద్యం కంపెనీలు అన్నీ ఆయనవే. జగన్ మాఫియా సామ్రాజ్యాన్ని విస్తరిస్తున్నాడు. వైసిపి ప్రభుత్వంలో ఇరిగేషన్ పనులన్నీ నిలిపివేశారు. సిఎం జగన్‌కు రంగుల పిచ్చి. టిడిపి హాయంలో కట్టిన భవనాలకు సిగ్గులేకుండా రంగులు వేసుకుంటున్నాడు. రంజాన్ తోఫాకు డబ్బులు లేవు కానీ... రంగులకు డబ్బులెలా వచ్చాయి? బిసిలకు పథకాలు లేవు...కానీ సాక్షికి మాత్రం కోట్ల రూపాయల ప్రకటనలు ఇస్తు న్నారు. సాక్షి ఉద్యోగులకు ప్రభుత్వంలో పదవులు ఇస్తున్నారు. సాక్షి గుమస్తా ఇప్పుడు రాష్ట్రంలో సకల శాఖా మంత్రి. రాష్ట్రంలో ప్రజల మెడపై కత్తిపెట్టి వైసిపి నేతలు ఆస్తులు ఖాజేస్తున్నారు. నంద్యాలలో అబ్బుల్ సలాం కుటుంబాన్ని ఎలా వేధించి చంపారో అంతా చూశాం. మైనారిటీలకు ఇచ్చే అన్ని పథకాలు రద్దు చేశారు. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ పెట్టింది టిడిపి. వక్ఫ్ బోర్డు అస్తులు కాపాడింది కూడా టిడిపినే.

## ప్రత్తికొండకు రోడ్డేయలేనోడు 3రాజధానులు కడతాడా?

పత్తికొండకు వస్తుంటే రోడ్డు చేశాను... దారుణంగా ఉంది. పత్తి కొండకు రోడ్డు వేయలేని వ్యక్తి మూడు రాజధానులు కడతాడా? ఆయన సొంత జిల్లా కడపలో స్టీల్ ప్లాంట్ కట్టాడా? ప్రపంచంలో మూడు రాజధానులు ఎక్కడైనా ఉన్నాయా? కర్నూలుకు హైకోర్టు వస్తే నేను అడ్డుపడుతున్నానని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.

కర్నూల్‌లో మేంకట్టిన ఎయిర్ పోర్ట్‌లో జగన్ దిగాడు. మనం తెచ్చిన సోలార్‌ప్లాంట్ తాను ప్రారంభించాడు. స్థానికంగా పంటల బీమా చెల్లింపులు లేవు. ధరల స్థిరీకరణ నుంచి ఉల్లి, టమాటా పంటల రైతు లను ఆదుకోవాలి. నకిలీ విత్తనాల కారణంగా పత్తి దెబ్బ తిన్నది. దీనికి రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి. రైతులకు డ్రిప్ సబ్సిడీలు కొనసాగించాలి.

# కర్నూలు జిల్లాలో ఉప్పొంగిన జన సంద్రం!



## • అడుగడుగునా నీరాజనాలు పట్టిన జనం
## • బాబు ఆగాల్సిందేనని పిల్లాపాపలతో రోడ్లపైకి!
## • నిర్ణీత సమయానికి 4గంటల ఆలస్యంగా టూర్

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - కర్నూలు)

తమ అభిమాన నేతను చూసేందుకు కర్నూలులో పల్లెప్రజలు రోడ్డెక్కారు. చంద్రన్నను చూడాల్సిందేనంటూ పల్లెల్లో జనం అడుగడుగునా కాన్వాయ్‌కు అడ్డ పడుతూ నీరాజనాలు పలికారు. వయసుతో సంబంధం లేకుండా చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు రోడ్ల పైకి వచ్చి చంద్రబాబునాయుడుకు నీరాజనాలు పలికారు.దారిపొడవునా జనం రోడ్లకిరువైపులా, మిద్దెలు, మేడలపై నిలబడి చంద్రన్న రాకకోసం గంటలతరబడి వేచిచూశారు. మూడురోజుల పర్యటన నిమిత్తం బుధవారం మధ్యాహ్నం కర్నూలు జిల్లా ఓర్వకల్లు ఎయిర్ పోర్టుకు చేరుకున్న చంద్రబాబునాయుడుకు పార్టీనేతలు, కార్యకర్తలు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. కర్నూలులో విద్యార్థులు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఫీజు రీయింబర్స్ మెంట్ అందకపోవడం తదితర సమస్యలను చంద్రబాబుకు విన్నవించారు. ఈ సందర్భంగా జాబు రావాలి అంటే బాబు రావాలి అంటూ విద్యార్థులు నినాదాలుచేశారు. నిరుద్యోగులు, విద్యార్థులతో చంద్రబాబునాయుడు సమావేశ మయ్యారు. గత 42 నెలలుగా ఉద్యోగాల్లేక తాము ఏవిధంగా రోడ్డునపడిందని నిరుద్యోగులు చంద్రబాబుకు వివరించి తాము మంచి ఉద్యోగాలు పొందాలంటే మళ్లీ మీరే సిఎంగా రావాలంటూ తమ మనోగతాన్ని విన్పించారు. అక్కడనుంచి కోడుమూరు, ఆలూరు, దేవనకొండ మీదుగా నిర్ణీత సమయానికి నాలుగు గంటల ఆలస్యంగా రాత్రి 9.30గంటలకు పత్తికొండ చేరుకున్నారు. దారిపొడవునా జనం చంద్రబాబును చూసేందుకు వేచిచూస్తూ రోడ్లకు అడ్డుపడటంతో నిర్ణీత సమయానికంటే 4 గంటల ఆలస్యంగా పర్యటన కొనసాగింది. ప్రత్తికొండలో సభ ముగించుకొని ఆదోనిలోని బస ప్రాంతానికి చేరుకునే సరికి అర్ధరాత్రి 12.30 గంటలైంది. కోడుమూరు సెంటర్‌లో మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాజకీయాల్లో నీతి నిజాయితీ ఉన్న వ్యక్తి విజయభాస్కర్‌రెడ్డి అని కొనియాడారు. కోడుమూరు సెంటర్ జనంతో కిటకిటలాడింది. పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం మార్కాపురం గ్రామంలో పత్తి పంటలను చంద్రబాబునాయుడు పరిశీలించారు. నకిలీ విత్తనాల కారణంగా తీవ్రంగా నష్టపోయినట్లు రైతులు చంద్రబాబుకు వివరించారు. నకిలీ విత్తనాలపై జిల్లా కలెక్టర్ వరకు ఫిర్యాదులు చేసినా న్యాయం జరగలేదని వాపోయారు. ప్రజా ప్రతినిదులు కూడా కంపెనీలవారితో కుమ్మక్కు అయ్యారని



రైతులఅవేదన వ్యక్తంచేశారు. పత్తిపంట సాగుచేసి నకిలీ విత్తనాలతో తీవ్రంగా నష్టం పోయామని చంద్రబాబు వద్ద అవేదన వ్యక్తంచేశారు. రాత్రి 9.30 ప్రాంతంలో చంద్రబాబునాయుడు పాల్గొన్న పత్తికొండ రోడ్ షోకు జనం పోటెత్తారు. వెల్లువలా తరలివస్తున్న జనాన్ని చూసి వైసిపినేతల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.ఏదోవిధంగా చంద్రబాబు పర్యటనలను భగ్నం చేసేందుకు పేటిఎం బ్యాచ్‌తో చిల్లరవేషాలు వేస్తున్నాయి. ఇవేమీ పట్టించుకోకుండా అధినేత ముందుకు సాగిపోతున్నారు.

## అంబోతుల్లా తయారైన వైసిపి నేతలు

పత్తికొండరోడ్‌షోలో చంద్రబాబునాయుడు మాట్లాడుతూ వైసిపినేతలు ఆంబోతుల్లా తయారై విచ్చల విడిగా ప్రతిపక్షాలు, ప్రజలపై దాడులకు దిగుతున్నారు. ఆంబోతుల్లా వ్యవహరిస్తున్న వైసిపినేతలను కంట్రోల్ చెయ్యాల్సిన డిజిపి గుడ్లప్పగించి చూస్తున్నారు. బాబాయ్‌ను చంపి నారాసుర రక్తచరిత్ర అని నాపై రాశాడు. తండ్రి హత్యపై వివేకా కూతురు సుప్రీం కోర్టుకు వెళ్లి పోరాడుతుంది. ప్రతిపక్షాలపై దాడులు చేయించి డిజిపి సమర్థించుకుంటున్నారు అలాసమర్థించిన నాటి డిజిపి సవాంగ్ అన్న ఇప్పుడు ఏమయ్యాడు? నందిగామ వెళితే రాళ్లు వేసి అలజడి సృష్టించే ప్రయత్నం చేశారు. పూలల్లో రాళ్లు వచ్చాయని నందిగామ ఘటనపై పోలీసులు చెప్పారు.అంటే రేపు పూలల్లో బాంబులు వస్తాయా? నాకు నాప్రాణం ముఖ్యంకాదు...రాష్ట్ర ప్రజలు,రాష్ట్ర భవిష్యత్తే ముఖ్యం. పవన్‌కళ్యాన్ మీటింగ్‌కు భూములు ఇస్తే గుంటూరు జిల్లాలో గ్రామస్థులను వేధించారు. రోడ్డు విస్తరణ పేరుతో ఇళ్లు కూలగొట్టారు. నేను ఆపాలను కుంటే జగన్ నాడు తిరిగేవాడా?రాష్ట్రంలో ఎక్కడఅన్యాయం జరిగినాముందు నేనే స్పందిస్తా.ప్రజా స్వామ్యాన్ని కాపాడడం సీనియర్ నేతగా నాబాధ్యత.5వేలు 10వేలు ఇచ్చిగెలుద్దామని జగన్ అనుకుంటున్నాడు, ఈసారి ఆయన పప్పులు ఉడకవు. డబ్బులకు మన జీవితాలు తాకట్టు పెట్టుకుంటామా అని చంద్రబాబునాయుడు ప్రజలను ప్రశ్నించారు.



# కర్నూలు జిల్లాలో...
# అధినేతకు నీరాజనం













# సంక్షోభంలో ఆక్వా రైతులు



## మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**అమరావతి, నవంబరు 16 (చైతన్యరథం) :** ఆక్వా రైతులు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారని మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా...

జగన్ పాలనలో ఆక్వా రంగం తిరోగమనం పాలైంది. టీడీపీ హయాంలో ఆక్వా రంగం ప్రధాన ఆదాయ వనరుగా రూపొందింది. నేడు ఆక్వాకు ఉన్న మద్దతు ధరను రూ.240 నుంచి తమ లూటీ కోసం రూ.210కి కుదించారు.జగన్‌రెడ్డి అసమర్థతతో ఆక్వా రంగాన్ని కుదేలు చేశారు. ప్రభుత్వం ఆక్వా రైతుల పొట్ట కొడుతోంది. సంక్షోభంలో ఉన్న ఆక్వా రైతులను ఆదుకోవాల్సిన అవసరముంది. ఆక్వా రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే టీడీపీ నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారు. టమోటా రైతుల పరిరక్షణకు ఒక వ్యవస్థను నెల కొల్పాలి. సంక్షోభంలో ఉన్న ఆక్వా రైతులను ఆదుకోవాల్సిన జగన్‌రెడ్డివారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చిన ప్రతిపక్ష టీడీపీ నేతలపై అక్రమ కేసులు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.ఆక్వారైతుల సమస్యలపై శాంతియుతంగా పోరాటం చేసిన టీడీపీ నేతలను అక్రమ కేసులతో ఇబ్బందులకు గురిచేయడం అప్రజాస్వామిక విధానాలకు నిదర్శనం.చంద్రబాబు హయాంలో దేశంలోనే అగ్రభాగాన ఉన్న ఆక్వారంగం నేడు జగన్‌రెడ్డి పాలనలో పతనావస్థకు చేరింది.

### సబ్సిడీలు ఎత్తేసి జె ట్యాక్స్ తో దోపిడీ

మద్దతు ధర లభించక ఆక్వా రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. షరతుల పేరుతో సబ్సిడీలు ఎత్తివేసి, జే ట్యాక్స్‌తో ఆక్వా రైతులను దోచుకుంటున్నారు. ప్రశ్నించిన వారిని అణచి వేయాలనే కుట్రలు సాగబోవని హెచ్చరిస్తున్నాం. రాష్ట్రంలో రొయ్య రైతులు విలవిలలాడుతున్నారు. 100 కౌంట్ రొయ్యలకు కిలోకు రూ.240 మద్దతు ధర అంటూ జగన్‌రెడ్డి నియమించిన మంత్రుల కమిటీ తమ దోపిడీ కోసం రూ.210కి తగ్గించారు. ఈ ధర కూడా రైతులకు దక్కడం లేదు. ప్రస్తుతం రూ.180 లోపే ఉంది. దీంతో కేజీకి రూ.60వరకు రైతులు నష్టపోతున్నారు. పెరిగిన పెట్టుబడులు, మేత,మందుల ధరలు,నాణ్యతలేని సీడ్, వైరస్ ప్రభావం నుంచి పంటను కాపాడుకుని దిగుఓబడులు సాధిస్తే పతనమైన ధరలతో తీవ్రంగా నష్టపోతున్నారు. రొయ్య రైతులకు యూనిట్ విద్యుత్తును రూ.1.50 చొప్పున సరఫరా చేస్తామన్న జగన్‌రెడ్డి రెండేళ్లకే మడమ తిప్పారు. జగన్‌రెడ్డి పాలనలో అన్నదాతలు తీవ్ర సంక్షోభంలో కూరుకు పోయారు. పంటలకు మద్దతు ధర లేదు. పంట నష్టపోయినవారికి పరిహారం అందలేదు. రైతు భరోసా రైతు దగాగా మారింది. అన్నదాతల ఆత్మహత్యల్లో దేశంలోనే మూడో స్థానం, కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే రెండో స్థానంలో ఏపీ ఉంది. ఎక్కువ అప్పులున్న కుటుంబాల్లో ఏపీ ప్రథమ స్థానంలో ఉంది. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటుచేసి ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని చెప్పిన జగన్‌రెడ్డి చేతులెత్తేశారు.టమోట పంటకు మద్దతుధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నా జగన్‌రెడ్డి పట్టించు కోవడం లేదు.

### 1 రూపాయికి పడిపోయి టమోటా ధర

కర్నూలు జిల్లా పత్తికొండ మార్కెట్‌లో కిలో టమోట ధర రూ.1కి పడిపోయింది. ఉల్లి పరిస్థితి దిగజారింది. కర్నూలులో కిలో ఉల్లి రూ.6కి పడిపోయింది. రైతులు తక్కువ ధరకే పంట అమ్ముకునేదాక జగన్‌రెడ్డి ఏం చేస్తున్నారు? ఉల్లి రైతుకు మద్దతు ధర క్వింటాకు రూ.770 ఉన్నా, ఆ ధరకు ఎక్కడా కొనుగోలు చేయడం లేదు. వేరుశనగ పంటకూ మద్దతు ధర లభించడం లేదు. క్వింటాకు మద్దతు ధర రూ.5,850 ఉంటే,రూ.5,200కి మాత్రమే రైతులు ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకునే పరిస్థితి ఉంది. సజ్జ మద్దతు ధర క్వింటాకు రూ.2,350 ఉంటే, ప్రసుతం మార్కెట్ ధర రూ.2 వేలే పలుకుతోందని జ్యోతుల నెహ్రూ ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆక్వా రైతుల పాలిట విలన్ జగన్‌రెడ్డి

**ప్రభుత్వ అసమర్థత వల్ల సంక్షోభంలో ఆక్వా రంగం**

**టీడీపీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణరాజు**



**అమరావతి, నవంబరు 16(చైతన్యరథం):** జగన్‌రెడ్డి అసమర్థ విధానాల వల్ల మూడున్నరేళ్ల నుంచి రాష్ట్రంలో ఆక్వారంగం సంక్షోభంలో కూరుకుపోయిందని తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణరాజు తెలిపారు. ఆక్వా రైతుల రక్తాన్ని వైసీపీ నేతలు పీల్చి పిప్పిచేస్తున్నారని బుధవారం ఆయన ఒక ప్రకటనలో మండిపడ్డారు. ఫీడ్ ధరలు, సీడ్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నా రొయ్యల ధరలు మాత్రం పతనమవుతున్నాయన్నారు. భారతీ సిమెంట్, సాక్షి పేపర్ ఒక రూపాయి నష్టానికి అమ్ముతారా అని అడిగారు. ఆక్వా రైతు మాత్రం ఉత్పత్తులను ఎందుకు నష్టానికి అమ్ముకోవాలని ప్రశ్నించారు. ఆక్వా రైతులపై వైసీపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందన్నారు. రైతు సంక్షేమమే దేశ సంక్షేమంగా భావించి పాలించాల్సిన ప్రభుత్వం రైతుల పొట్ట కొట్టి తాడేపల్లి ప్యాలెస్ ఖజానా నింపుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆక్వా రైతులను ముప్ప తిప్పలు పెడుతున్నారన్నారు. జగన్‌రెడ్డి చర్యలతో ఆక్వా రైతులు, ఫీడ్ తయారీదారులు, ప్రాసెసర్లు / ఎగుమతిదారులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నట్లు పేర్కొన్నారు. దేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించి పెట్టే ఆక్వా రంగం అభివృద్ధికి చంద్రబాబు పాలనలో చర్యలు తీసుకుంటే ఇప్పుడు జగన్ అసమర్థ విధానాల వల్ల ఆక్వారంగం సంక్షోభంలో కూరుకుపోయిందని తెలిపారు. ఏపీ స్టేట్ ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ యాక్ట్(యాక్ట్ ఆఫ్ 29/2020), సీడ్‌యాక్ట్ నం.36/2020లను జే టాక్స్ కోసం తీసుకొచ్చి ఆక్వా రైతులకు వేదింపులకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు. కిలో రొయ్యల ఉత్పాదనకు రూ.300 వ్యయం అవుతుంటే, రూ.180కు అమ్ముకోవలసి రావడం ప్రభుత్వ ఘోర వైఫల్యానికి నిదర్శనంగా పేర్కొన్నారు. ఆక్వా రైతు క్రాప్ హాలిడే ప్రకటిస్తే జరగబోయే చర్యలకు వైసీపీ ప్రభుత్వం మే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ సరఫరా చేస్తామని నాడు జగన్‌రెడ్డి చెప్పి, నేడు యూనిట్ చార్జీలు రూ.5.30 వరకు వసూలు చేస్తున్నారని వివరించారు.

### ఫీడ్ పరిశ్రమల నుంచి టన్నుకు రూ.5 వేల జే టాక్స్

ఫీడ్ పరిశ్రమల నుంచి కేజీకి రూ.5 చొప్పున టన్నుకు రూ.5 వేలు జే టాక్స్ వసూలు చేస్తున్న విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఆక్వా జోన్ పరిధిలోని రైతులకు మాత్రమే సబ్సిడీ పేరుతో 80శాతం మందికి విద్యుత్ సబ్సిడీలు ఎత్తివేయడం ముమ్మాటికీ ఆక్వా రైతులకు ద్రోహం చేయడమేనన్నారు. ఆక్వా జోన్ నాన్ ఆక్వా జోన్‌తో సంబంధం లేకుండా విద్యుత్ సబ్సిడీ కొనసాగించాలని డిమాండ్ చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే ప్రతి ఆక్వా రైతుకు యూనిట్ రూపాయిన్నరకే విద్యుత్ సరఫరా చేస్తామని మంతెన సత్యనారాయణ రాజు చెప్పారు.

# జగనన్న కాలనీల పేరుతో దోపిడీ

**హాస్టళ్ల సమస్యలు పట్టని మేరుగ నాగార్జున • మొరుగుతున్న తాడేపల్లి పెంపుడు కుక్కలు**

**టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గూడూరి ఎరిక్షన్ బాబు**



అమరావతి, నవంబరు 16(చైతన్యరథం): జగనన్న కాలనీల పేరుతో దోపిడీ చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గూడూరి ఎరిక్షన్‌బాబు మండిపడ్డారు. జగనన్న ఇళ్లు పేదల పాలిట శాపంగా మారాయని బుధవారం ఆయన ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ప్రకటన యథాతథంగా... పేదల ఇళ్ల నిర్మాణ సామగ్రిలో కూడా జగన్‌రెడ్డి కమీషన్లకు కక్కుర్తిపడి వేల కోట్లు దోచుకుంటున్నాడు. జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన దగ్గర నుంచి రాష్ట్రంలో పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజల జీవన స్థితి గతులు పూర్తిగా దిగజారిపోయాయి. మోసపూరితమైన సంక్షేమం, విస్తృత ప్రచారాలతో ప్రజలను జగన్ రెడ్డి ప్రభుత్వం మోసం చేస్తోంది. లక్ష రూపాయల నుంచి లక్షన్నర విలువ చేసే ఇళ్ల స్థలం ఇచ్చి, అందులో ఇల్లు కట్టుకోవాలని ఒత్తిడి చేస్తున్నారు. పేదవాళ్లతో రూ.5 లక్షల వరకు అప్పులు చేయిస్తున్న పాపం జగన్ రెడ్డిదే. ఇళ్ల నిర్మాణ సామగ్రిలో కూడా జగన్ రెడ్డి కమీషన్లకు కక్కుర్తిపడి వేలకోట్లు దోచుకుంటున్నాడు. పెరిగిన ధరల నేపథ్యంలో జగన్ ప్రభుత్వం రూ.1.80 లక్షలు ఇచ్చి, ఇల్లు పూర్తిచేయాలని మెడ మీద కత్తిపెడుతోంది.ప్రభుత్వం ఇచ్చే అరకొర డబ్బులు పునాదులు వేయడానికి కూడా సరిపోవడం లేదు.

### మొరుగుతున్న తాడేపల్లి పెంపుడు కుక్కలు

ప్రజలు పడుతున్న ఇబ్బందులపై మాట్లాడి, వాళ్లకు భరోసా కల్పించే పవన్ కళ్యాణ్, చంద్రబాబులపై తాడేపల్లి పెంపుడుకుక్కలు మొరుగుతున్నాయి. మంత్రి మేరుగ నాగార్జునకు ఆవేశం తప్ప, ఆలోచన ఉండదు. సజ్జల ఇచ్చిన స్క్రిప్టు చదివేసి జగన్‌రెడ్డి దగ్గర మార్కులు కొట్టేయాలనే తపన తప్ప, పేదవాళ్లు పడుతున్న ఇబ్బందులు మంత్రికి ఏమాత్రం పట్టడం లేదు. సాంఘిక సంక్షేమశాఖ హాస్టళ్లలో సమస్యలుకుప్పలు, కుప్పలుగా పడి ఉన్నాయి. వాటిని పరిష్కరించలేని మేరుగ నాగార్జున ఇళ్ల నిర్మాణంపై మాట్లాడడం హాస్యాస్పదం. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ల్యాండ్, శాండ్, వైన్, మైన్‌లపై అడ్డగోలుగా రూ.2 లక్షల కోట్లకు పైగా సంపాదించి అక్రమ ఆస్తులు కూడబెట్టాడు. ఇదీ చాలక రాజధాని మాటున విశాఖలో భూకబ్జాలు, ఆక్రమించు కోవడం,బెదిరించి ఆస్తులు దొబ్బడం,భూములను లాక్కునే పనిలో ఉన్నాడు. పేదవాళ్ల ఖాతాల్లోకి రూ.10వేలు వేసి, పది చేతులతో లక్ష రూపాయలు వివిధరూపాల్లో లాక్కునే వైసీపీ నాయకులకు పేదవాళ్ల సంక్షేమం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు. 2024 తర్వాత మోసగాళ్ల అడ్డా, తాడేపల్లి ప్యాలెస్ అన్నీ మట్టికలిసిపోవడం ఖాయం. మేరుగ నాగార్జున వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుంది. జగన్ రెడ్డికి ఎంత భజన చేసినా 2024లో మిగిలేది చిప్పకూడే. జగనన్న ఇళ్లలో జరుగుతున్న అక్రమాలు, అన్యాయాలన్నీ త్వరలో బహిర్గతమవుతాయి. వైసీపీ నాయకుల దోపిడీ రాజకీయాలు తేటతెల్లమవుతాయి. ఆ సమయంలో వైసీపీ నాయకులంతా తలదించుకోక తప్పదు. జగనన్న ఇళ్లపై జరుగుతున్న మోసాలపై జనసేన, టీడీపీ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని గూడూరి ఎరిక్షన్ బాబు హెచ్చరించారు.



**ప్రశ్నించిన టీడీపీ నేతలపై**

# అక్రమ కేసులు దుర్మార్గం

**టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు**

అమరావతి, నవంబరు 16(చైతన్యరథం): ఆక్వా రైతులను ఆదుకోవాల్సిన జగన్‌రెడ్డి, ప్రశ్నించిన టీడీపీ నేతలపై పెద్దఎత్తున అక్రమ కేసులు నమోదు చేయించడం దుర్మార్గమైన చర్యగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. తక్షణమే అక్రమ కేసులను ఉపసంహరించు కోవాలని బుధవారం ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సంక్షోభంలో ఉన్న ఆక్వా రైతులను ఆదుకోవాల్సిన జగన్‌రెడ్డి, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ప్రతిపక్ష టీడీపీ నేతలపై అక్రమ కేసులు నమోదు చేయించడాన్ని తీవ్రంగా ఖండించారు. పశ్చిమ గోదావరి జిల్లా ఉండిలో టీడీపీ నేతలు నిమ్మల రామానాయుడు, మంతెన రామరాజు, వెంకట శివరామరాజు, పత్తిపాటి పుల్లారావుతో పాటు మరో 400 మందిపై నమోదు చేసిన అక్రమ కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు.ఆక్వాకు మద్దతు ధరపై మంత్రుల కమిటీ మొదట నిర్ణయించిన రూ.240 నుంచి తమ లూటీ కోసం రూ.210కి కుదించడం జగన్‌రెడ్డి అసమర్థతకు నిదర్శనంగా పేర్కొన్నారు. ఆక్వా రైతుల సమస్యలపై శాంతియుతంగా పోరాటం చేసిన టీడీపీ నేతలను అక్రమ కేసులతో ఇబ్బందులకు గురిచేయడం అప్రజాస్వామిక విధానాలకు నిదర్శనమన్నారు.చంద్రబాబు హయాంలో దేశంలోనే అగ్రభాగాన ఉన్న ఆక్వారంగం నేడు జగన్ రెడ్డి పాలనలో పతనావస్థకు చేరిందని ఆందోళన వ్యక్తం చేశారు. మద్దతు ధర లభించక ఆక్వా రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. షరతుల పేరుతో సబ్సిడీలు ఎత్తివేసి, జె ట్యాక్స్ తో ఆక్వా రైతులను దోచుకుంటున్నారని తెలిపారు. ప్రశ్నించిన వారిని అణచివేయాలనే కుట్రలు సాగబోవని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

**ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ**

# అంత్యక్రియలు

హైదరాబాద్: సూపర్‌స్టార్ కృష్ణ అంత్యక్రియలు హైదరాబాద్‌లోని జుబ్లీహిల్స్ మహా ప్రస్థానంలో తెలంగాణా ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో ఘనంగా ముగిశాయి. ఆయన



గౌరవార్థం పోలీసులు గాల్లోకి తుపాకులు పేల్చి గౌరవవందనం చేశారు.అంతకు ముందు పద్మాలయ స్టూడియో నుంచి అంతిమయాత్ర మహా ప్రస్థానం వరకు చేరుకుంది. నటశేఖరుడికి కడసారి వీడ్కోలుపలికేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు, సినీ, రాజకీయ ప్రముఖులు, అభి మానులు తరలివచ్చారు.

# ముగిసిన టివి5 మూర్తి విచారణ

**మూర్తికి చంద్రబాబునాయుడు ఫోన్**

మంగళగిరి (చైతన్యరథం), నవంబర్ 16: మంగళగిరి సీఐడీ కార్యాలయంలో రెండోరోజు టీవీ5 మూర్తి విచారణ కొనసాగింది. న్యాయవాది ఉమేష్ చంద్ర ఫోన్ ను సిఐడి పోలీసులు లాక్కోవడంతో సిఐడి కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. టీవీ5 ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ మూర్తిని వెంటనే విడుదల చేయాలని మద్దతుదారులు ఆందోళన చేశారు. రెండు రోజుల్లో విచారణ పూర్తికాదన్న సీఐడీ అధికారులు...మరికొన్ని రోజులు విచారణకు రావాల్సి ఉంటుందని మూర్తికి తెలిపారు. న్యాయస్థానం ఆదేశాలు ఎలా ఉంటే.. అలా నడుచుకుంటానని చెప్పిన టీవీ5 మూర్తి హైదరాబాద్ వెళ్లిపోయారు. టివి 5 మూర్తికి టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఫోన్ చేసి సంఘీభావం తెలిపారు. ధైర్యంగా ఉండాలని, తామంతా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. టీవీ5 మూర్తికి నాగబాబు ఫోన్ చేశారు. ధైర్యంగా ఉండాలని మూర్తికి సూచించారు. జనసేన మద్దతు ఉంటుందని నాగబాబు హామీ ఇచ్చారు.

# వ్యాపారస్తుల నడ్డి విరుస్తున్న జగన్‌రెడ్డి

- కొండెపి ఎమ్మెల్యే బాల వీరాంజనేయస్వామి ధ్వజం
- టిడిపి వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో తిరువూరులో బాదుడే బాదుడు
- వ్యాపారులకు కరపత్రాలు పంచి చైతన్యం నింపిన డూండీ రాకేష్



తిరువూరు, నవంబర్ 16: రాష్ట్రంలో వ్యవస్థలను విధ్వంసం చేసి అన్నివర్గాల ప్రజలపై పన్నులు, ఛార్జీల భారం మోపి జగన్మోహనరెడ్డి ఏకబాదుడు బాదుతున్నాడని కొండెపి ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయ స్వామి విమర్శించారు. టిడిపి వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో బుధవారం నాడు "బాదుడే బాదుడు.. వ్యాపారులపై వీరబాదుడు.." పేరిట ఆందోళన నిర్వహించారు. తిరువూరు పొట్టి శ్రీరాములు సెంటర్ నుండి ప్రధాన వీధిలో ప్రదర్శన నిర్వహించి ప్రతీ దుకాణానికి వెళ్లి కరపత్రాలు పంచారు. టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు డూండీ రాకేష్ వ్యాపార వర్గాలకు వైసీపీ ప్రభుత్వంలో ఎదురవుతున్న వేధింపులు, అక్రమ కేసుల గురించి వివరించి వారిలో చైతన్యం నింపారు. ఈ సందర్భంగా జోన్-3 కోఆర్డినేటర్, కొండెపి ఎమ్మెల్యే బాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ మూడున్నరేళ్లలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలుపెంచి ప్రజల నడ్డివిరిచిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందని మండిపడ్డారు. విద్యుత్ చార్జీలకు తోడు అదనంగా ట్రూఅప్ ఛార్జీల బాదుడు బాదారని, చిన్న-మధ్యతరహా పరిశ్రమలకు పవర్ హాలీడే ఇచ్చి పరిశ్రమలు మూయించారని, లక్షలాది మంది ఉపాధికి గండికొట్టారని విమర్శించారు. ఉచిత ఇసుక రద్దుచేసి సిమెంట్ సిండికేట్లతో కుమ్మక్కై భవన నిర్మాణ రంగాన్ని కుదేలు చేశారని, ఫలితంగా భవన నిర్మాణ రంగ కార్మికులు ఉపాధి కోల్పోగా, నిర్మాణ వ్యాపారులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి దాపురించిందని ఎమ్మెల్యే బాల వీరాంజనేయస్వామి ఆందోళన వ్యక్తం చేశారు. చెత్తపన్ను విధించిన ముఖ్యమంత్రిగా జగన్మోహనరెడ్డి చరిత్రలో నిలిచిపోతారని ఆయన ఎద్దేవాచేశారు. షాపు కేటగిరీని బట్టి నెలకు రూ.100 నుండి రూ.15 వేల వరకూ పన్ను బాదుతున్నారని, అది కాకుండా తడి చెత్త, పొడి చెత్త వేరు చేయక పోయినా, రోడ్లపై చెత్త వేసినా జరిమానాలతో వ్యాపారస్తులను వైసీపీ ప్రభుత్వం వేధిస్తోందని ఆయన మండిపడ్డారు. తిరువూరు నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి శావల దేవదత్త మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనన్ని పన్నులు ఏపీలోనే ఉన్నాయని ఆరోపించారు.

కోవిడ్ సమయంలో దేశవ్యాప్తంగా పన్నులు తగ్గిస్తే ఏపీలో మాత్రం వ్యాపారుల ముక్కు పిండి పన్నులు వసూలు చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్ మాట్లాడుతూ వైసీపీ పాలన అంటే అరాచకం.. విధ్వంసం.. వేధింపులేనని మండిపడ్డారు. టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు డూండీ రాకేష్ మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఏపీలో వ్యాపార రంగ అభివృద్ధికి ఈజ్ అఫ్ డూయింగ్ బిజినెస్ పద్ధతి అవలంబిస్తే జగన్‌రెడ్డి పాలనలో జె-టాక్స్ పాలసీతో దోచుకుంటున్నారని ఆరోపించారు. బెల్లం అమ్మకాల పైనా చిల్లర కేసులు పెట్టి వేధించే స్థాయికి వైసీపీ ప్రభుత్వం దిగజారిందని మండిపడ్డారు.

గృహ వినియోగానికి వాడే బెల్లం అమ్మకాల పైనా కేసులు పెట్టడాన్ని డూండీ రాకేష్ తప్పుబట్టారు. వ్యాపార సంస్థలు,షాపుల ముందు ఏర్పాటుచేసే బోర్డుల పైనా బోర్డుసైజు, రకం బట్టి పన్నులు విధించి వ్యాపారుల జేబులు కొడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాపారులతో పాటు అన్నివర్గాల ప్రజలు సుఖశాంతులతో జీవించాలంటే చంద్ర బాబును మళ్ళీ ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పని చేయాలని రాజేష్ పిలుపునిచ్చారు. వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు పద్మశేఖర్, వెలివేటి కృష్ణ, హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శులు గురుప్రసాద్, మాల్యాద్రి, వెంకట్రావు, అధికార ప్రతినిధులు అరవపల్లి ఆంజనేయులు, తటవర్తి వాసు, పూర్ణచందు, ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్లు మొహిద్దీన్, తలాన్ శేఖర్, రాష్ట్ర కార్యదర్శి జయవరపు శ్రీరామమూర్తి, గుంటూరు కార్పొరేటర్ బాబు, తిరువూరు కార్పొరేటర్ సురేంద్ర, కృష్ణాజిల్లా వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి ప్రకాశరావు, తిరువూరు నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు రామారావు, ఎన్టీఆర్ జిల్లా ప్రధానకార్యదర్శి వాసం మునియ్య, తిరువూరు పట్టణ టిడిపి అధ్యక్షులు బొమ్మసాని ఉమా మహేశ్వరరావు, కార్యదర్శి సింధు శ్రీను, టిడిపి బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందిమళ్ళ శేషగిరిరావు, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్య దర్శి గుమ్మడి గురుప్రసాద్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ళ వెంకటరమణ, కార్యదర్శి కె.కె.బాబు, విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు గూడపాటి పద్మశేఖర్, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్రఉపాధ్యక్షులు జి.కోటేశ్వరరావు, టిడిపి జోన్-2 మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్‌బాబు, టిడిపి నాయకులు కొత్తే ప్రసాదరావు,సుంకర కృష్ణమోహన్, తాళ్ళూరి రామారావు, వీరారెడ్డి, చెరుకూరి రాజేశ్వర రావు, హరిచరణ్ కిట్టు తదితరులు పాల్గొన్నారు.





తెలంగాణ తెలుగు దేశం పార్టీ

### తెలంగాణాకు మేలుచేసింది

# తెలుగుదేశమే!

## నాయకులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలి

## చేవెళ్ల పార్లమెంట్ టిడిపి నేతలతో కాసాని జ్ఞానేశ్వర్ భేటీ





హైదరబాద్ (చైతన్యరథం), నవంబర్ 16: తెలంగాణా తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ను అభినందించేందుకు బుధవారం చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ భవన్‌కు తరలివచ్చారు. నూతన అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన కాసానిని వారు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజల అండతోనే టిడిపి 40 ఏళ్ల ప్రస్థానం నిర్విరామంగా కొనసాగుతోందని అన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో చేసిన అభివృద్ధి ఆనవాలు గ్రామగ్రామానా ఉన్నాయన్నారు. రంగారెడ్డి జిల్లా పరిషత్ అధ్యక్షునిగా గతంలో పనిచేసిన తనకు చేవెళ్లతో ఉన్న అనుబంధాన్ని గుర్తుసుకున్నారు. వాటర్ స్కీమ్‌లు,రోడ్లు-భవనాలు, మౌలికవసతులన్నీ టిడిపి హయాంలో చేపట్టినవే అన్నారు. తెలంగాణకెంతో మేలుచేసినపార్టీ తెలుగుదేశమని పేర్కొంటూగతంలోచేసిన మంచి ఇప్పుడు ఉపయోగపడుతోందని అన్నారు.

### అసెంబ్లీస్థాయిలో పార్టీని పటిష్టం చేయాలి!

ప్రజాందోళనలు, పార్టీ కార్యక్రమాలు, సభ్యత్వ నమోదు, అన్నింటిలో నెలవారీ టార్గెట్లు పెట్టుకుని పనిచేయాలని కాసాని సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 35వేల సభ్యత్వం చేర్పించాలని, ప్రతి నియోజకవర్గానికి ఇద్దరు చొప్పున పార్లమెంటుకు 14మందిని పంపి స్థానికంగా 10మందికి శిక్షణ ఇప్పించి సాంకేతిక ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. ప్రతి అసెంబ్లీలో పార్టీ సంస్థాగతంగా పటిష్టం కావాలని, అనుబంధ సంఘాలను బలోపేతం చేయాలని, సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని కోరారు. చేవెళ్ల, మల్కాజిగిరిలో పునర్ వైభవం సాధిస్తే రాష్ట్రం మొత్తం మీద దాని ప్రభావం పడుతుందని అన్నారు. ఈ సమావేశంలో చేవెళ్ల పార్లమెంట్ టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు సుభాష్ యాదవ్, వెంకటరెడ్డి, రాష్ట్రపార్టీ అధికార ప్రతినిధి మ్యాడం రాజేశ్వర రావు, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

### కాసాని రాకతో ప్రతి గ్రామంలో కదలిక

కాసాని రాకతో ప్రతిగ్రామంలో కదలిక ప్రారంభమైందని, ప్రమాణ స్వీకారం సందర్భంగా నగరంలో భారీ ర్యాలీతో ప్రతిచోటా చర్చ బయల్దేరిందని, స్తబ్దత వీడి ప్రతి కార్యకర్త బయటకు వస్తున్నారని నాయకులు ఈ సందర్భంగా కాసానితో పేర్కొన్నారు. టిడిపి ఎక్కడుందనే ప్రశ్నకు కాసాని ప్రమాణ స్వీకార ర్యాలీనే జవాబుగా పేర్కొంటూ ఆరోజు నుండి ఈనాటివరకు ఎన్టీఆర్ భవన్ కార్యకర్తల సందోహంతో కళకళలాడటమే నిదర్శనమన్నారు.

కాసాని జడ్పీ ఛైర్మన్‌గా అప్పట్లో గ్రామ పంచాయితీ భవనాలను ప్రారంభించారని గుర్తుచేశారు. లోకేశ్, సుదర్శన్ ఠాకూర్, రత్నం, కల్పన, జయశ్రీ తదితరులు ప్రసంగించారు. శేరిలింగంపల్లి, మహేశ్వరం, పరిగి, చేవెళ్ల, వికారాబాద్, రాజేంద్రనగర్, తాండూరు నుంచి భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు.

### త్వరలో నియోజకవర్గాల పర్యటనలు

పదిమంది మంచికి పాటుబడిన పార్టీకి మంచి జరగాలన్నదే తన ఆకాంక్షగా కాసాని పేర్కొన్నారు. ఉన్న నాయకత్వం బలపడాలి, కొత్త నాయకత్వం తయారు కావాలి, నిరంతరం ప్రజల్లో ఉండాలి, సమస్యల పరిష్కారం కోసం కృషిచేయాలని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి మీ అభిప్రాయాలు చెప్పండంటూ పేరు పేరునా అడిగి తెలుసుకున్నారు. ఏమన్నా సమస్యలుంటే చెప్పండి, నేను పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. త్వరలో ప్రతి నియోజకవర్గాన్ని సందర్శిస్తానని, నాయకులంతా నిరంతరం ప్రజల్లోఉండాలని కోరారు.





# జాతీయం
NATIONAL NEWS

# కర్ణాటక పాఠశాలలో నమాజ్ వివాదం
## క్షమాపణ చెప్పిన యాజమాన్యం



మంగళూరు, నవంబరు 16: కర్ణాటకలోని ఉడుపి జిల్లా, కుందపూర్ తాలూకా, శంకరనారాయణ పట్టణంలో మదర్ థెరీసా మెమోరియల్ పాఠశాలలో విద్యార్థుల చేత నమాజ్ చేయించడంతో పెద్ద ఎత్తున దుమారం రేగింది. పలు సంఘాలు ధర్నా చేయడంతో ఆ పాఠశాల యాజమాన్యం క్షమాపణలు చెప్పింది.

ఈ పాఠశాలలో సోమవారం ఆటల పోటీల ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆ సమయంలో అజాన్‌ను లౌడ్‌స్పీకర్‌లో వినిపించారు. విద్యార్థుల చేత నమాజ్ చేయించారు. ఈ వీడియో వైరల్ అవడంతో హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. పాఠశాల వద్ద ధర్నా నిర్వహించాయి. దాంతో పాఠశాల యాజమాన్యం వెంటనే స్పందించింది. అజాన్ వినిపించడం పొరపాటే నని అంగీకరించింది. క్షమాపణలు చెప్పింది. సమాజంలో శాంతి, సామరస్యాలు, సమానత్వం తీసుకురావాలన్న ఉద్దేశంతో ఈ ప్రార్థన చేయించినట్లు ఓ టీచర్ చెప్పారు. అయి తే అజాన్ వినిపించడం పొరపాటేనని అంగీకరించారు.

మరొక వీడియోలో ఆ పాఠశాల టీచర్ ఒకరు మాట్లాడుతూ, అజాన్ వినిపించడం పొర పాటేనని అంగీకరించారు. సమాజంలో శాంతి, సామ రస్యాలు, సమానత్వం కోసం ప్రార్థన చేయించినట్లు తెలిపారు. ఈ పాఠశాల యాజమాన్యానికి వ్యతిరేకంగా మంగళ వారం కూడా నిరసనప్రదర్శనలు జరిగాయి. హిందూ జనజాగృతి సమితి నేత మోహన్ గౌడ మాట్లాడుతూ, నమాజ్ చేయాలని హిందూ విద్యార్థు లను నిర్బంధించడం అన్యాయమని చెప్పారు. ఈ పాఠశాల గతంలో హిందూ విద్యార్థులు బొట్టు పెట్టు కోవడాన్ని, గాజులు, పట్టీలు ధరించడాన్ని నిషేధించిం దని తెలిపారు. కర్ణాటక విద్యా చట్టానికి వ్యతిరేకంగా ఈ పాఠశాల ఈ నిర్ణయం తీసుకుందన్నారు. జాతీయ బాలల హక్కుల కమిషన్, రాష్ట్ర విద్యా శాఖలకు తాను ఫిర్యాదు చేస్తానని చెప్పారు.





# మా అభ్యర్థిని బీజేపీ కిడ్నాప్ చేసింది
## ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా

న్యూఢిల్లీ, నవంబరు 16: గుజరాత్‌లోని సూరత్‌కు చెందిన తమ అభ్యర్థి కంచన్ కంచన్ జరీవాలాను బీజేపీ గూండాలు కిడ్నాప్ చేశారని ఆప్ నేత, ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా ఆరోపించారు. సూరత్ ఈస్ట్ నియోజక వర్గం నుంచి కంచన్ జరీవాలా ఆప్ తరపున పోటీ చేయనున్నారు. గుజరాత్ ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతో బీజేపీ తమ అభ్యర్థులను ఎత్తుకెళుతున్నట్లు చెప్పారు. మంగళవారం నుంచి కంచన్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులు కనిపించడం లేదని తెలిపారు. నామినేషన్ పేపర్లు దాఖలు చేసేందుకు ఆఫీసు నుంచి బయటకు వచ్చిన కంచన్‌ను బీజేపీ గుండాలు ఎత్తుకెళ్లినట్లు సిసోడియా ఆరోపించారు.

# దగ్గు మందు అపవాదు భారత్‌కు అవమానం
## ఇన్ఫోసిస్ నారాయణమూర్తి

న్యూఢిల్లీ, నవంబరు 16: భారత్‌లో తయారైన దగ్గు మందు తీసుకుని జాంబియాలో 66 మంది చిన్నారులు మృతి చెందారని ఆఫ్రికా ఆరోపించడం భారత్‌కు సిగ్గుచేటని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి అన్నారు. బెంగళూరులో మంగళవారం నిర్వహించిన ఇన్ఫోసిస్ సైన్స్ పురస్కారాల ప్రకటన కార్యక్రమంలో ఆయన ఈ విషయంపై తీవ్రంగా స్పందించారు. కరోనా టీకాలను అభివృద్ధిచేసి విదేశాలకు ఎగుమతి చేసినటువంటి భారత పరిశోధనా రంగానికి దగ్గు మందు అపవాదు మచ్చ తీసుకొచ్చిందని చెప్పారు. భారతీయ సమాజం ఎదుర్కొంటున్న గున్యా, డెంగీలకు ఇప్పటి వరకు టీకాలు కనుగొనకపోవడం పరిశోధన రంగం వైఫల్యమేనని వ్యాఖ్యానించారు. విజ్ఞాన పరిశోధనల్లో సమన్వయ లోపంతోపాటు నిధులు పొందడంలో విద్యాసంస్థలు అవస్థలు పడుతున్నాయని, ప్రభుత్వ ప్రోత్సాహకాలను సకాలంలో పొందలేకపోతున్నాయని నారాయణమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, ఇన్ఫోసిస్ సైన్స్ ఫౌండేషన్ పురస్కారాలను ఆరుగురు శాస్త్రవేత్తలకు ప్రకటించారు. వీరిలో సుమన్ చక్రవర్తి (ఇంజినీరింగ్ కంప్యూటర్ సైన్స్), సుధీర్ కృష్ణస్వామి (హ్యుమానిటీస్), విధిత వైద్య (లైఫ్ సైన్సెస్), మహేశ్ కాక్డే (గణితం), నిస్సీమ్ కనేకర్ (భౌతిక శాస్త్రం), రోహిణి పాండే (సోషల్ సైన్స్)లకు పురస్కారాలు ప్రకటించారు. వీరికి జనవరిలో పురస్కారాలతోపాటు స్వర్ణ పతకం, లక్ష అమెరికన్ డాలర్లు అందిస్తారు.








## తైవాన్‌పై దాడి చైనా వ్యూహాత్మక తప్పిదం

**ఆ దాడి ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర లాంటిదే!**

వాషింగ్టన్: తైవాన్‌పై చైనీస్ దాడి ఉక్రెయిన్ దండయాత్ర మాదిరిగానే వ్యూహాత్మక తప్పిదని అమెరికా పేర్కొంది. తైవాన్‌పై చైనా దాడి చేయడం రాజకీయ, భౌగోళిక వ్యూహాత్మక తప్పిదమని అమెరికా అమెరికా జాయింట్ చీఫ్స్ చైర్మన్ జనరల్‌మార్క్ పేర్కొన్నారు. తైవాన్‌పై చైనాదాడి ఉక్రెయిన్‌పై రష్యాదాడి చేసినంత ఘోరమైన వ్యూహాత్మక తప్పిదమని పెంటగాన్ టాప్ జనరల్ బుధవారం హెచ్చరించారు. ఉక్రెయిన్‌లో రష్యన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌చేసిన వ్యూహాత్మక తప్పిదం లాగానే ఇది అవివేకం,రాజకీయ తప్పిదం, భౌగోళిక రాజకీయతప్పిదం,వ్యూహాత్మక తప్పిదం అవుతుందని ఆయన వ్యాఖ్యానించారు.

## మోదీ, జిన్ పింగ్ మాటామంతీ

బాలి: ఇండోనేషియాలో జరుగుతున్న జీ20 సదస్సులో పాల్గొన్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఎదురుపడ్డారు. జీ20 సదస్సుకు వచ్చిన నేతల కోసం ఇండోనేషియా అధ్యక్షుడు జొకో విడోడో విందు ఏర్పాటు చేశారు. ఆ సందర్భంగా నరేంద్ర మోదీ, షీ జిన్‌పింగ్ కలుసుకున్నారు. కాసేపు మాట్లాడుకున్నారు. ఈ సదస్సుల్లో చైనా, భారత్ దేశాధినేతల మధ్య అధికారిక సమావేశాలు అయితే లేవు. 2020లో గాల్వాన్ వద్ద భారత, చైనా సైనికుల మధ్య జరిగిన ఘర్షణల తరువాత మోదీ, షీ జిన్‌పింగ్ కలుసుకోవడం ఇదే తొలిసారి. ఇంతకు ముందు షాంఘై సమిట్‌లో ఇద్దరు పాల్గొన్న వ్యక్తిగతంగా కలుసుకోలేదు.

### ఉక్రెయిన్ షెల్లింగ్ దాడిలో

# 50 మంది రష్యన్ సైనికుల మృతి



కీవ్: ఉక్రేనియన్ సాయుధ దళాల జనరల్ స్టాఫ్ మంగళవారం నాడు ఉక్రేనియన్ దళాలు తూర్పు ప్రావిన్స్ లుహాన్స్‌కు 70 కిలోమీటర్ల దూరంలో (45 మైళ్ళు) ముందు వరుసల వెనుక ఉన్న డెనెజ్నికోవ్ గ్రామాన్ని షెల్ చేయడంతో రష్యా సేనలు భారీ ప్రాణ నష్టం చవిచూశాయి. ఉక్రేనియన్ ఫిరంగిదళాల దాడిలో దాదాపు 50మంది రష్యన్ సైనికులు మరణించడమో, లేక గాయాలపాలు కావడమో సంభవించింది. ఉక్రెయిన్ - రష్యా యుద్ధం ప్రారంభమయ్యాక ఒకే సంఘటనలో ఇంత పెద్దఎత్తున ప్రాణనష్టం జరగడం ఇదే ప్రథమంగా భావిస్తున్నారు. ఉక్రెయిన్‌లో ఇది అరుదైన సందర్భమని కైవ్ సైన్యం బుధవారం తెలిపింది. అయితే దీనిపై రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెంటనే సమాధానం ఇవ్వలేదు. రాయిటర్స్ స్వతంత్రంగా ఉక్రేనియన్ మిలిటరీ దాడిని ధృవీకరించలేదు.

80 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగల అధునాతన రాకెట్ వ్యవస్థలను అమెరికా ఉక్రెయిన్‌కు అందించింది. గతనెలలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సన్నిహిత మిత్రుడు, చెచెన్ నాయకుడు రంజాన్ కదిరోవ్ ఉక్రేనియన్ ఫిరంగి దళం దాడిలో తన సైనికులు 23 మంది మరణించారని, మరో 58 మంది గాయపడ్డారని చెప్పారు.

# ఇరాన్ మార్కెట్‌లో కాల్పులు

## 5గురు మృతి, 10 మందికి గాయాలు



టెహ్రాన్: ఇరాన్‌లోని నైరుతి ఖుజెస్తాన్ ప్రావిన్స్‌లో బుధవారం నిరసనకారులు, భద్రతా దళాలపై గుర్తుతెలియని ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో కనీసం ఐదుగురు మరణించారని అక్కడి మీడియా బుధవారం తెలిపింది. ఇజె నగరంలోని సెంట్రల్ మార్కెట్ వద్దకు రెండు మోటారు సైకిళ్లపై చేరుకున్న ఉగ్రవాదులు నిరసనకారులు, భద్రతా దళాలపై కాల్పులు జరపగా, ఐదుగురు మరణించారు. కనీసం 10 మంది గాయపడినట్లు ఇరాన్ వార్తాసంస్థ ఇర్నా తెలిపింది. అయితే ఈ దాడికి బాధ్యులమని ఏ ఉగ్రవాద సంస్థ ప్రకటించలేదు. అధికారిక లెక్కల ప్రకారం అక్టోబర్ 26న షిరాజ్‌లోని షా చెరాగ్ సమాధిపై ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ చేసిన సాయుధ దాడిలో కనీసం 13 మంది మరణించారు. ఇరాన్ దుస్తుల కోడ్‌ను ఉల్లంఘించినందుకు పోలీసులచే అరెస్టు చేయబడిన మూడు రోజుల తర్వాత సెప్టెంబరు 16న మహ్సా అమిని మరణించినప్పటి నుండి ఇరాన్ లో పెద్దఎత్తున ఆందోళనలు చెలరేగుతున్నాయి. గత రెండునెలలుగా జరుగుతున్న నిరసన ప్రదర్శనల్లో డజన్ల కొద్దీ వ్యక్తులు హతమయ్యారు. ఇందులో ప్రధానంగా నిరసనకారులు, భద్రతా దళాల సభ్యులు కూడా ఉన్నారు.

# టమాటో వేసిన ప్రతి రైతుకు రూ.50 వేలు పరిహారం ఇవ్వాలి

● మాదినేని ఉమామహేశ్వరనాయుడు



కళ్యాణదుర్గం (చైతన్యరథం) నవంబరు 16 అనంతపురం జిల్లా,కళ్యాణదుర్గం నియోజకవర్గంలో గిట్టుబాటు ధర లేక నష్టపోయిన ప్రతి టమాటో రైతును ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు డిమాండ్ చేశారు. కళ్యాణదుర్గం మునిసిపాలిటీ పరిధిలోని ముదిగల్లు ప్రాంతంలోని టమేటా పొలాలని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఆధ్వర్యంలో పలువురు టీడీపీ నేతలు పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి అనుకూలించడం వల్ల ఎడతెరిపి లేకుండా నిత్యం కురుస్తున్న వర్షాలతో ఈ ప్రాంతంలో సాగుచేసిన 25 వేల ఎకరాలకు పైగా టమాటా పంట పూర్తిగా మద్దతు ధర లేక పోవడం తో ఏమాత్రం మార్కెట్ చేసుకోకుండా రైతులు పొలాల్లోనే వదిలివేసారని వివరించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రైతులను అన్ని విధాలుగా ఆదుకునే వారమని ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏమాత్రం రైతులను పట్టించుకోకుండా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు తీవ్రంగా నష్టపోయామని ఈ సందర్భంగా తెదేపా నాయకులు వివరించారు. అనంతరం ఇంచార్జ్ ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ నియోజకవర్గంలో 25వేల ఎకరాలకు పైగా రైతుల టమాటో సాగు చేశారని 50 వేల నుంచి లక్ష రూపాయల వరకు ప్రతి ఎకరానికి పెట్టుబడి పెట్టి ఒక్క టమాటో కూడా మార్కెట్ కు తరలించుకోకుండా పొలాల్లోని వదిలేశారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ రైతులను పరామర్శించి ఆదుకునే దిశగా ఏమాత్రం ప్రయత్నాలు చేయలేదని విమర్శించారు. ప్రతి టమోటా రైతును వెంటనే ఆదుకోవాలని ఎకరానికి 50వేల రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మురళి, బ్రహ్మసముద్రం కన్వీనర్ శ్రీరాములు, జిల్లా కార్యదర్శి తలారి సత్యప్ప, గోళ్ల ఎంపీటీసీ ఓబయ్య, కామక్కపల్లి నాగరాజు, వడ్డే నాగరాజు, బిక్కి గోవిందరాజులు, ఐటీడీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదిమూలం మంజు, ఐటీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతనేని మధు, మాజీ సర్పంచ్ అంజినేయులు, తిమ్మగానీపల్లి మల్లి, చక్రపాణి, ఎర్రిస్వామి, వెంకీ, ప్రకాష్, శీన,యాలేటి ఈశ్వరయ్య,అంగడి రామలింగప్ప, ఉటంకి రామాంజనేయులు, గుభానపల్లి వన్నూరుస్వామి, కోడిపల్లి తిమ్మరాజు, కొల్లురప్ప, మంజునాథ్, పెద్ద మంజునాథ్, మనోహర్, రాజశేఖర్, పాలప్ప, మల్లేష్, అంజి, మంజు, యాలేటి నత్తి, రామదాసు, జి.ఎర్రిస్వామి,ఎర్రిస్వామి,ఓబయ్య తదితరులు పాల్గొన్నారు..

# ముస్లిం కుటుంబ ఆత్మహత్యల కేసును నీరుగార్చే కుట్ర

● ప్రభుత్వంపై మండిపడ్డ మాజీ మంత్రి కాలవ శ్రీనివాసరావు




రాయదుర్గం (చైతన్యరథం) నవంబరు 16 : నిరుపేద ముస్లిం మైనార్టీ కుటుంబం సామూహిక ఆత్మహత్య ఘటనలో వాస్తవాలను వెలికితీయాల్సిన పోలీసులు తప్పుడు స్టేట్ మెంట్ తో కేసును పక్కదారి పట్టిస్తున్నారని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు తీవ్రంగా మండిపడ్డారు. హెడ్ కానిస్టేబుల్ రఘునాథరెడ్డి వేధింపుల వల్ల ఆత్మహత్యలకు పాల్పడ్డ షేకున్ బీ, మన్సూర్ బాషాల అంత్యక్రియల్లో పాల్గొనడానికి టీడీపీ నాయకులతో కలిసి బొమ్మణహాల్ మండలం, ఉంతకల్లు గ్రామానికి వెళ్లకుండా పోలీసులు అడుగడుగునా ఆంక్షలు విధించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. కనేకల్లు హెడ్ కానిస్టేబుల్ రఘునాథరెడ్డి తీవ్రంగా భయపెట్టడం వల్లే తమ కుటుంబం సామూహిక ఆత్మహత్యకు పాల్పడిందని కుటుంబ సభ్యులు మొదట్లో స్వచ్ఛందంగా తెలిపారన్నారు. బళ్లారి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన తల్లి షేకున్ బీ, మన్సూర్ బాషాల సోదరుడు మహబూబ్ బాషా తమ కుటుంబం చావుకు రఘునాథరెడ్డి కారకుడు అని పదే పదే స్పష్టంగా చెప్పిన తర్వాతనే తాను మంగళవారం సాయంత్రం పరామర్శించాడానికి వెళ్లానన్నారు. బళ్లారిలో రూరల్ సి.ఐ యుగంధర్ సమక్షంలోనే కుటుంబ సభ్యులు విలేకర్లతో మాట్లాడారన్నారు. తరువాత సి.ఐ యుగంధర్ శత విధాలుగా మహబూబ్ బాషాను భయపెట్టి ముందు ఇచ్చిన స్టేట్మెంట్ కు భిన్నంగా మాకుటుంబం చావుకు కారణం మా అన్న భార్య బంధువులేనని తప్పుడు స్టేట్మెంట్ ఇప్పించారన్నారు. ఒక నిరుపేద ముస్లిమ్ కుటుంబం ఆత్మహత్యలపై తప్పుడు స్టేట్మెంట్ ఇప్పించడం వల్ల కలిగే ప్రయోజనం ఏంటని పోలీసులను ప్రశ్నించారు. పోలీసుల నిజాయితీని, చిత్తశుద్ధిని చాటుకొంటే సమాజం హర్షిస్తుందన్నారు.

**బాధిత కుటుంబానికి రూ.25 లక్షలు పరిహారం అందించాలి**

జరిగిన బాధాకర సంఘటనపై తాను రాజకీయ ప్రయోజనం ఆశించడం లేదని, తన ప్రత్యర్థి ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి కారణమని తానెక్కడ ఆరోపణలు చేయలేదన్నారు. నిరుపేద మైనార్టీ కుటుంబం సామూహికంగా ఆత్మహత్యకు పాల్పడి మరణిస్తే బాసటగా నిలవడం తప్పెలావుతుందని నిలదీశారు. బాధిత కుటుంబానికి రూ.25 లక్షలు నష్ట పరిహారం అందించాలన్నారు. రాయదుర్గానికి సంబంధం లేని పోలీసు ఉన్నతాధికారిని నియమించి, కేసును నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి హెడ్ కానిస్టేబుల్ రఘునాథరెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు వేధింపుల వల్లే ఆ కుటుంబం ఆత్మహత్యకు పాల్పడిందని వారం కిందే పత్రికల్లో వార్తలు వచ్చాయన్నారు. నిరుపేద ముస్లిమ్ కుటుంబం ఆత్మహత్యకు రఘునాథరెడ్డినే కారణమని సాక్ష్యాలు, ఆధారాలు తమవద్ద ఉన్నాయని కాలవ స్పష్టం చేశారు. నిజాయతీ ఉన్న అధికారిని నియమిస్తే రఘునాథరెడ్డి కారకుడు అని తాను నిరూపించడానికి కూడా సిద్ధంగా ఉన్నానని తెలిపారు. సాధారణ హెడ్ కానిస్టేబుల్ ను కాపాడటానికి వందలాది మంది పోలీసులు మోహరించడంపై ఆయన మండిపడ్డారు. అంత్యక్రియలకు వెళ్లకుండా అడ్డుకోవాలని ఏ చట్టంలో ఉందో చెప్పాలని పోలీసులను ప్రశ్నించారు. మృతి చెందిన నిరు పేద మైనార్టీ కుటుంబానికి బాసటగా నిలవడానికి ఉంతకల్లు గ్రామానికి వెళ్తానని, నిజాన్ని బతికించడానికి, న్యాయం కోసం ఎంతదూరమైన వెళ్తానని కాలవ శ్రీనివాసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బలరామి రెడ్డి, హనుమంత రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చంద్రహాస్, తిమ్మరాజు, ఉంతకల్ దీలిప్, సోమన్న గౌడ్, నెమకల్లు బసప్ప, హనుమంతు, రాము, చంద్రశేఖర్ రెడ్డి, చింతకుంట చంద్రారెడ్డి, పయ్యావుల అనిల్, ఉప్పరహాల్ నాగరాజు,ఉద్దేహాల్ బాబు, సంగప్ప, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధపు హామీలు, అసత్య ప్రచారాలతో మళ్లీ గద్దెనెక్కిందుకు జగన్ కుట్ర



మచిలీపట్నం (చైతన్యరథం) నవంబరు 16: అబద్ధపు హామీలు, అసత్య ప్రచారాలతో అడ్డదారిలో అందలం ఎక్కేందుకు జగన్‌రెడ్డి మరోసారి బీహారి గ్యాంగ్‌తో చేతులు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా కుల/మత ఘర్షణలు సృష్టించనున్నందున తెలుగుదేశం పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉంటూ అధికార పార్టీ కుయుక్తులను త్రిప్పి కొట్టాలని కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు వ్యాఖ్యానించారు. నియోజకవర్గ టీడీపీ కార్యాలయం నందు నిర్వహించిన పెనమలూరు నియోజకవర్గ పరిధి, రియల్ టైం స్టాటిస్టిక్స్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఐటీడీపీ ఇన్‌ఛార్జ్ బోడె ప్రసాద్ మాట్లాడుతూ పోల్ మేనేజ్మెంట్ సమర్ధంగా నిర్వహించాలంటే... బూత్ కన్వీనర్లు చెట్టు వేర్లు లెక్కన పైకి కనిపించకుండా కీలకమైన పాత్ర పోషిస్తారని, రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల దాదాపు 9 లక్షల ఓట్లు తొలగించినందున ప్రతీ పోలింగ్ బూత్ కన్వీనర్ కూడా తమ పరిధిలోని యూనిట్ ఇంచార్జీలు, క్లస్టర్ ఇంచార్జీలతో సమన్వయంతో పనిచేస్తూ ప్రతీ ఓటరును గుర్తించి పార్టీ సానుభూతిపరుల ఓట్లను తొలగించకుండా అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకోవాలి : బీకే పార్థసారథి



పెనుకొండ (చైతన్యరథం) నవంబరు 16: జయమంగళి నదిలో ప్రభుత్వమే అక్రమంగా జె.పి వెంచర్స్ పేరుతో ఇసుకను రీచ్ నుంచి భారీగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బికె. పార్థసారథి ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో తాము చేపట్టిన ఆందోళన నేపథ్యంలో ఇసుక రీచ్‌ను కొంత కాలం మూసివేశారని, కానీ నేడు మళ్ళీ ఇసుకను భారీగా తరలిస్తున్నారని, ప్రకృతి వనరుల్ని దోచుకుంటున్నారని అన్నారు. ఇసుక త్వకాల్లో కీలకంగా వ్యవహరిస్తున్న జె.పి వెంచర్స్‌కు అనుమతులు రద్దు చేయాలని, పేదల ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుకను ఉచితంగా ఇవ్వాలన్నారు. వైసీపీ నాయకులు చేపడుతున్న అక్రమ ఇసుక రవాణాపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని లేదంటే పెద్దఎత్తున ఆందోళన చేపడతామని పార్థసారథి హెచ్చరించారు. అనంతరం స్థానిక ఎమ్.ఆర్.వోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, మహిళ అధ్యక్షురాలు నుబ్బరత్నమ్మ, నియోజకవర్గం కమిటీ అధ్యక్షులు చిన్నప్పయ్య, వాల్మీకి సాధికార రాష్ట్ర సభ్యులు ఈశ్వరప్ప, జిల్లా బీసీ.సెల్ అధికారప్రతినిధి శేఖర్, జిల్లా రైతు కమిటీ అధికార ప్రతినిధి శ్రీనివాస రెడ్డి, మాజీ ఎంపిపిలు సత్యనారాయణ, గోవిందరెడ్డి, మాజీ జెడ్పీటసీ, నంజుండప్ప, వడ్డెర సాధికార రాష్ట్ర కమిటీ సభ్యుడు హనుమయ్య, ప్రధాన కార్యదర్శి నరసింహులు, తెలుగు యువత అధ్యక్షుడు వెంకటేష్, శ్రీనివాస్, బాలు, ఆనంద్ క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు కృష్ణారెడ్డి, గంగాధర్, చంద్రశేఖర్, రామంజి, మండల కమిటి సభ్యులు జయసింహ, చంద్రసేఖర్,రామంజి,మండల కమిటీసభ్యులు జయసింహ, రాజేష్, లవకుమార్, ఆదినారాయణ, సుబ్బన్న, నారాయణ, లక్ష్మీపతి, మంజు, రామరాజు జిల్లా తెలుగు యువత కార్యద్శి ప్రవీణ్ రెడ్డి, రైతు కమిటీ అధ్యక్షుడు హనుమంతరెడ్డి, దివ్యంగుల కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, మహిళా అధ్యక్షురాలు లలితమ్మ, నాగేశ్వరి, మాజీ సర్పంచులు, నారాయణరెడ్డి, గంగాధర్, మైలారప్ప, సీనియర్ నాయకులు, అశ్వర్త నారాయణ, పాపిరెడ్డి పల్లి నారాయణ మాజీ ఎంపిటిసిలు కన్నప్ప, మూర్తి, మోదారవి,బీసీ సెల్ కార్యద్శి ఈశ్వరప్ప, ఉపాధ్యక్షుడు చౌడప్ప,మాజీ వైస్ ఎంపిపి చౌడప్ప,గ్రామ కమిటీ అధ్యక్షులు,సురేష్,పరిగి సురేష్,నాగరాజు,మధు, శ్రీరామప్ప,మోదా శివ, లక్ష్మన్న, జులారెడ్డి, అక్కులప్ప, మంజు, హేమంత్, గోవిందప్ప, లక్ష్మీదేవమ్మ, నాగరాజు, ఆదినారాయణ, రమణ, మహేష్, అమరేష్, బెస్త శశికుమార్, అర్జున, హనుమంతు, రామంజీ, విరూపాక్ష తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్భాట కార్యక్రమాలు తప్ప రాచమల్లు సాధించిందేమిటి?

● ఉక్కు ప్రవీణ్ మండిపాటు




ప్రొద్దుటూరు (చైతన్యరథం) నవంబరు 16: రాచమల్లు.. మీరు చేసింది భూమి పూజలా లేదు ఆరాచక పూజాలా ఉంది. అధికార యంత్రాంగం కళ్ళు మూసుకుందా? అంటూ ఉక్కు ప్రవీణ్ ఆర్భాట కార్యక్రమాలపై నిప్పులు చెరిగారు. రాజకీయ జన్మనిచ్చిన రామేశ్వరంకు ఏమీ చేయలేని ఎమ్మెల్యే ఏడాదికి 500 కోట్లతో ప్రొద్దుటూరును అభివృద్ధి చేశానని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. మట్కా బెట్టింగ్, గ్యాంబ్లింగ్‌తో పాటు అసాంఘీక, అరాచక కార్యక్రమాలు చేపట్టడం తప్ప శివప్రసాద్‌రెడ్డి ఏం చేశారని ప్రవీణ్ ప్రశ్నించారు. శివపార్వతుల సాక్షిగా అంటూ ఒట్టు పెట్టుకునే రాచమల్లు ఆ శివాలయం పక్కనే మాంసాహారం షాప్ ఏర్పాటు చేయడం ఆయన పవిత్రతకు నిదర్శనమా? ఎమ్మెల్యే ఇంత అట్టహాసం చేయడం చూస్తుంటే జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ, జెమ్స్ అండ్ జువెలరీ పార్కు లేదా అపెరల్ పార్కు, జిల్లా కేంద్రమో లేక మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవమోనని తాము భావించామని, తీరా టౌన్‌లో ఒక చిన్న మార్కెట్‌ను ఓపెనింగ్ చేయడం వింతగా ఉందన్నారు. మార్కెట్ ప్రారంభోత్సవానికి చిన్న వ్యాపారస్తుల నుండి పెద్ద వ్యాపారస్తుల నుంచి ఆర్.టీ.కే టాక్స్ వసూల్ చేసిన ఘనత శివప్రసాద్‌రెడ్డి అనుచరులది కాదా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే తన ఆర్భాటపు ప్రకాచారాల కోసం దాదాపు 48 గంటల పాటు పొద్దుటూరు పట్టణ ప్రజలకు నరకం చూపించారని, మార్కెట్ కూల్చి మార్కెట్ వ్యాపారులను జైలుకు పంపి బదిలీపై ఎక్కడికో వెళ్లిన అప్పటి మున్సిపల్ కమిషనర్ రాధాకు ఇప్పుడు ఈ భూమి పూజకు ఏమిటి సంబంధమని ప్రవీణ్ నిలదీశారు. సొంత పార్టీలో ఉన్న అసమ్మతిని ....నా అరెస్టు ద్వారా జరిగిన పరిణామాలను నాకు పెరిగిన ప్రజాభిమానం నుండి ప్రజల దృష్టిని మళ్లించడం కోసమే ఈ మార్కెట్ ప్రారంభోత్స నటాకానికి తెర తీశారని అన్నారు.

## అనంతలో రెండో రోజు తెలుగు మహిళల మాటా మంతి



అనంతపురం (చైతన్యరథం) నవంబరు 17: రాష్ట్ర ప్రభుత్వ పనితీరు, రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులు, ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు టీడీపీ రాష్ట్ర మహిళా న్యాయకత్వంలో రూపొందించిన మాటామంతి కార్యక్రమంలో అనంతపురం నగరంలోని 30వ డివిజన్‌లో నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజలతో మమేకమై రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను, ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు మాజీ మేయర్ మదమంచి స్వరూప, తెలుగు మహిళ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి అంచల రంగమ్మ, తెలుగుమహిళ నాయకులు లక్ష్మీ, రాజేశ్వరి, ప్రశాంతి తదితరులు నేరుగా ఇంటింటికి వెళ్లారు. జగన్‌రెడ్డి పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను వారికి వివరించారు. రాష్ట్రాభివృద్ధి ఒక్క టీడీపీతోనే సాధ్యమన్న వారు వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు.

## టీడీపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలి

● శ్రేణులకు జేసీ ప్రభాకర్‌రెడ్డి పిలుపు



తాడిపత్రి (చైతన్యరథం) నవంబరు 16: వచ్చే ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని శ్రేణులకు జెసి ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం పెద్దవడుగూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ఆయన హజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జగన్‌రెడ్డి మూడున్నరేళ్ల పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని, కనీసం ఒక్క రోడ్డు నిర్మాణం కూడా చేపట్టలేదన్నారు. సంక్షేమం పేరు రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారని, అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. రాష్ట్రాభివృద్ధి చేతగాక ప్రతిపక్ష టీడీపీ నేతలపై దాడులకు పాల్పడుతూ అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. జగన్‌రెడ్డి అరాచక పాలనపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో ఎన్ఆర్ఐల సేవలు అవసరం

● అమెరికా పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరుకున్న వై.వీ.బీ



ఉయ్యూరు (చైతన్యరథం) నవంబరు 16: గత రెండు నెలల పాటు అమెరికా దేశంలో పర్యటించి బుధవారం గన్నవరం చేరుకున్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.వీ.బీ రాజేంద్ర ప్రసాద్‌కు టీడీపీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. కంకిపాడు మండల సెంటర్ టీడీపీ నాయకులు, అభిమానులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వై.వీ.బీ మాట్లాడుతూ... అభిమానుల ఆధరాభిమానులకు కృతజ్ఞణ్ణి అని రెండు నెలల అమెరికా పర్యటనలో ఎన్నారై టిడిపి, తానా మరియు ఇతర సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్‌తో పాటు అనేక కార్యక్రమాల్లో పాల్గొనన్నారు. అమెరికాలోని వివిధ రాష్ట్రాల్లో పర్యటించి రాబోయే ఎన్నికల్లో ఎన్నారై టిడిపి నాయకులు మరియు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎన్ఆర్ఐలు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి టీడీపీ విజయానికి కృషి చేయాలని కోరారు. జగన్ పాలనపై ఎన్ఆర్ఐలకు నమ్మకం పోయిందని వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయానికి తమ వంతు కృషి చేస్తామని అనేక మంది ఎన్ఆర్ఐలు చెప్పడం సంతోషాన్ని కలిగించదన్నారు. అమెరికా పర్యటనలో వివిధ రాష్ట్రాల్లో ఐటీ, విద్య, వ్యవసాయం, సాంఘిక, సామాజిక మొదలగు అంశాలను అధ్యయనం చేయడంతో పాటు అనేక కొత్త విషయాలు తెలుసుకునే అవకాశం కలిగిందన్నారు. అమెరికా పర్యటన విజయవంతం కావడం సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ జంపన వీర శ్రీనివాస్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సయ్యద్ అజ్మతుల్లా, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి రాజులపాటి ఫణి, కంకిపాడు మండల పార్టీ అధ్యక్షులు సూది మల్ల రవీంద్ర, కంకిపాడు టౌన్ ప్రధాన కార్యదర్శి విక్రం, 10 వార్డ్ కౌన్సిలర్ పలియాల శ్రీనివాస్, పరిమి భాస్కర్, బూరెలు నరేష్, భాగ్యరాజ్, చలపాటి శ్రీను, షఫీ, యేనుగ జయ, గోగినేని రమణ, కొండా నాగేశ్వరరావు, కన్నయ్య, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ ఉనికి కోసమే కులాలు, ప్రాంతాల మధ్య చిచ్చు

● మండిపడ్డ రమేష్ నాయక్



అనంతపురం (చైతన్యరథం) నవంబరు 16: అనంతపురం టౌన్‌లో జిల్లా అంబేద్కర్ విగ్రహం వద్ద అనంతపురం పార్లమెంట్ టీడీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో నిరసన తెలపడం జరిగినది. ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్ మాట్లాడుతూ ఈ దేశానికి స్వతంత్రం వచ్చినప్పటి నుంచి అనేక ప్రభుత్వాలు మారినా ఎస్సీ, ఎస్టీల సంక్షేమ పథకాల్లో కోతగాని, మార్పులు గానీ , రద్దు చేయలేదు. గత ప్రభుత్వం చంద్రబాబునాయుడు పెట్టిన పథకాలను మరింతగా పెంచి గిరిజనాభివృద్ధికి దోహదపడ్డారు. 2019 ఎన్నికల్లో జగన్‌రెడ్డి ఇప్పుడున్న పథకాల కంటే ఇంకా నాలుగు రెట్లు చేసి గిరిజనులకు అభివృద్ధి చేసి చూపిస్తానని మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చి 18 పథకాలను రద్దు చేశాడని మండిపడ్డారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయంలో బీఏఎస్ స్కీమ్, క్రెడిట్ క్యాంప్ లోన్లు, నిరుద్యోగులకు కార్లు సబ్సిడీ ఇచ్చే లోన్లు, గిరిజనులకు భూమి కొనుగోలు పథకం, ఉన్నత విద్యను అందించే అంబేద్కర్ విదేశీ విద్య పథకం, వ్యవసాయం చేసే రైతులకు సబ్సిడీతో కూడిన పరికరాలు, అన్ని శాఖల నుంచి టైఅప్ గ్రాంట్లతో కూడిన రుణాలు, హౌసింగ్ స్కీమ్ క్రింద 2.50 లక్షల రూపాయలు గ్రాంట్‌ను అందించే స్కీము, గిరిపుత్రిక కళ్యాణ కానుకలు ఇంకా ఇలాంటి సంక్షేమ పథకాలు ఎన్నో కొనసాగించడం జరిగింది. ఈ పథకాల వల్ల ఎస్టీలలోని చాలా కుటుంబాలు అభివృద్ధి చెందాయి. ప్రస్తుత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు ఉన్న అన్ని పథకాలను రద్దు చేసి మా తిరోగమనానికి కారకులయ్యారు. రాజకీయ లబ్ధి కోసం గిరిజనులను అణిచివేయాలని దురుద్దేశంతో ఎస్టీ జాబితాలో ఇతర కులాలను కలుపుతామని 52 జీవోను విడుదల చేస్తూ ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేశారు. ఈ ప్రభుత్వం కులాల మధ్య చిచ్చు ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ ఉనికి కోసం పాటుపడుతున్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగించిన పథకాలను ఇప్పుడు యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేయడం జరిగింది లేని పక్షంలో గిరిజనులు అంతా కలిసి జగన్మోహన్ రెడ్డిని ఓడించడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

# బడుగు, బలహీన వర్గాలకు టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుంది : బుచ్చయ్యచౌదరి



రాజమండ్రి రూరల్ (చైతన్యరథం) నవంబరు 16: బడుగు బలహీన వర్గాలకు టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పేర్కొన్నారు. బుధవారం వేమగిరి గ్రామంలో రాష్ట్ర శెట్టిబలిజ కన్వీనర్ కుడిపూడి సత్తిబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన టీడీపీ శెట్టి బలిజ సాధికార సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలను అణిచివేసే దిశగా ఈ ముఖ్యమంత్రి ఈ ప్రభుత్వ పాలన సాగుతుందని పేదలకు, వెనుకబడిన వర్గాలకు అనేక పథకాలు ఇస్తున్నామని చెప్పుకోవడం తప్ప ఆ పథకాలు ఎంతమంది లబ్ధిదారులకు వర్తిస్తున్నాయని ఆయన అన్నారు. జగన్‌రెడ్డి బీసీ నాయకులుపై తన నిర్లక్ష్య వైఖరి చూపిస్తున్నారని ప్రశ్నించి మాట్లాడితే వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని నేడు బిసి వర్గాల్లో ఉన్న అనేక కులాల వారు చాలా ఇబ్బందులు పడుతున్నారని అవి ఈ ముఖ్యమంత్రికి కనిపించడం లేదా అని గోరంట్ల ప్రశ్నించారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు హయాంలో బడుగు బలహీన వర్గాలకు తోడుగా ఉన్నామని అందులో ముఖ్యంగా శెట్టి బలిజ సోదరులకు అనేక సంక్షేమ ఫలాలు అందజేసి వారికి పెద్దపీట వేసామని అలాగే బీసీ వర్గంలో ఉన్న అన్ని కులాల వారు ఐక్యతగా ఉండాలని వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలో తీసుకురావడానికి అన్ని కులాల వారు కృషి చేయాలని గోరంట్ల తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాస్, రాష్ట్ర శెట్టిబలిజ సాధికార కన్వీనర్ మునస అప్పారావు, పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పితాని శివరామకృష్ణ, పార్లమెంట్ శెట్టి బలిజ సాధికార కన్వీనర్ జోగు చక్రవర్తి, దంగెంటి రాంప్రసాద్, కొప్పిశెట్టి నాగేశ్వరావు, గుత్తుల కృష్ణ,యనమాదలా రాజు,పిన్నింటి ఏక బాబు,దార అన్నవరం, కండిపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న వైసిపి

● పంచాయతీ నిధులు మళ్లిస్తున్న ప్రభుత్వం : జీ.వీ ఆంజనేయులు



పల్నాడు (చైతన్యరథం) నవంబరు 16: రాష్ట్రంలో జగన్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజల జీవితాలతో చెలగాట మాడుతున్నారని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ. ఆంజనేయులు మండిపడ్డారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో నిత్యవసరాలు, గ్యాస్, పెట్రోలు, డీజిల్, కరెంటు, ఆర్టీసీ చార్జీలు పెంపును నిరసిస్తూ మంగళవారం సాయంత్రం బొల్లాపల్లి మండల కేంద్రంలో మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షతన నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వ అసమర్థ విధానాలను ఇంటింటికి వెళ్లి వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిద్దలూరులో టీడీపీ విస్తృతస్థాయి సమావేశం



గిద్దలూరు (చైతన్యరథం) నవంబరు 16: గిద్దలూరు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం బుధవారం చీతిరాల వెంకటేశ్వర్లు కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి, రాష్ట్ర పార్టీ ట్రైనర్‌లు కామేపల్లి శ్రీనివాసరావు, పసుపులేటి పాపారావు, అరుణారెడ్డి, హర్ష పాల్గొన్నారు.

## జగన్ పాలనలో ఆక్వా రంగం కుదేలు : మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి



విశాఖ (చైతన్యరథం) నవంబరు 16: ఉత్తరాంధ్ర తెలుగు రైతు సమావేశం విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర తెలుగురైతు విభాగ అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర తెలుగురైతు విభాగాల ఇన్‌ఛార్జ్ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుల వల్లా శ్రీనివాసరావు, భీమిలి నియోజకవర్గం కోరాడ రాజబాబు, తెలుగు రైతు వివిధ విభాగాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో రాష్ట్ర తెలుగు రైతు విభాగ అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... ఈ ప్రభుత్వం అడుగు పెట్టకా ఆక్వా రంగం నాశనమైందని, కర్నూల్‌లో టమోటా రైతు టమోటాలు రోడ్డు మీద పారేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా పంటలకు వైరస్‌లు వచ్చి రైతులు నష్టపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నార. శ్రీకాకుళంలో దోమపోటు ఇబ్బంది పడుతోందని, వరి ధాన్యం కొనుగులు అంతా వాలంటీర్ల చేతిలోకిస్తున్నారని, పంట వేసిన దగ్గర నుంచి వాలంటిర్లు ఫోటోలు దిగితున్నారు. ఒక కొత్త దళారి వ్యవస్థ తీసుకొస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ నాయకులకు దోచిపెట్టడానికి కొత్త ఎత్తుగడ వేశారు. ధాన్యం కొనుగోలులో అవకతవకలపై ఈ నెల18వ తేదీ మండపేటలో రైతు సదస్సు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. విదేశీ మారక ద్రవ్యం తెచ్చే ఆక్వా రంగంపై విజయసాయి రెడ్డి కన్ను వేశాడని ఫలితంగా ఆక్వాకి గిట్టుబాటు ధర లేకుండా చేస్తున్నారని అన్నారు. ఆక్వా రంగాన్ని కాపాడుకోవడానికి డిసెంబర్ 12న మత్స్య శాఖ కార్యాలయం వద్ద నిరసన చేపడుతున్నట్లు తెలిపారు. మోటర్లకు మీటర్ల పెడతామని ఈ ప్రభుత్వం ఉరితాడు వేస్తోందని, లక్షా 40 వేల పంపు సేట్లు ఉండేవని, ఎన్టీఆర్ హయాంలో 30 లక్షల పంపుసేట్లుకు పెరిగాయని, మోటర్‌కు మీటర్, విద్యుత్ ఛార్జీలు పెంపుపై డిసెంబర్ 26న నిరసన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.9,905.42 కోట్ల దళితుల నిధులు దారి మళ్లింపు

● ప్రభుత్వంపై మండిపడ్డ మాచవరపు ఆదినారాయణరావు



మచిలీపట్నం (చైతన్యరథం) నవంబరు 16: రాజ్యాంగబద్ధంగా దళితుల అభ్యున్నతికి ఉపయోగపడాల్సిన కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.9,905.42 కోట్ల ఎస్సీ నిధులను రాష్ట్రం ప్రభుత్వం పక్కదారి పట్టించడాన్ని కృష్ణా జిల్లా పార్లమెంట్ ఎస్సీసెల్ నాయకులు ఖండించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు మాచవరపు ఆదినారాయణరావు మీడియాతో మాట్లాడుతూ... రాజ్యాంగబద్ధంగా దళితుల అభ్యున్నతికి ఉపయోగపడాల్సిన కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఎస్సీ నిధులను సొంత పథకాలకు వాడుకునే హక్కు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. ఎస్సీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి నేడు దళిత వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ దళితులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో దళితుల అభివృద్ధి కోసం చంద్రబాబు అమలు చేసిన 29 పథకాలను రద్దు చేయడం ఎస్సీ కార్పొరేషన్ నిధులను ఇతర అవసరాలకు మళ్లించటం దారుణమన్నారు. జగన్‌రెడ్డి పాలనలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదని, జగన్‌రెడ్డి రచించిన రాజారెడ్డి రాజ్యాంగం మాత్రమే అమలు జరుగుతుందన్నారు. కాబట్టే రాష్ట్రంలో దళిత జడ్జీలకు, దళిత వైద్యులకు, దళిత భూములకు, దళిత మహిళలకు, దళిత ఉద్యోగులకు దళిత సంఘాల నాయకులకు రక్షణలేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల రక్షణకోసం రూపొందించబడిన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి చట్టాన్ని జగన్‌రెడ్డి రాజకీయ కక్షసాధింపుల కోసం ఉపయోగించడం దారుణమన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని సాగనంపటానికి టీడీపీ ఎస్సీసెల్ ఆధ్వర్యంలో దళిత సమభేరి ర్యాలీల డిసెంబర్ 5న విజయవాడలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సక్రాంత్రి తర్వాత జై భీం, జై టీడీపీ అనే నిరంతర కార్యక్రమాన్ని మొదలుపెట్టి దళిత వాడలలోని ప్రతి ఇంటికి జగన్మోహన్‌రెడ్డి దళిత వ్యతిరేక విధానాలను ప్రచారం చేసి దళితులను చైతన్యపరచి దళితద్రోహి జగన్‌రెడ్డిని గద్దెదించే వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు డాక్టర్ అభి, దేవరపల్లి అనిత, కలపాల కిషోర్, జుజ్జువరపు భాగ్యారావు, చౌటుపల్లి భాగ్యరాజు, ఉడుముల నరేష్, కొక్కిలిగడ్డ సామ్యూల్, దిరిసెం వెంకటరావు, లింగం బాబు రావు, కొక్కిలిగడ్డ సదనందా కిషోర్, పెట్రేటి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## దోచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న వైసీపీ పాలన

● నిమ్మక జయక్రిష్ణ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు




పాలకొండ (చైతన్యరథం) నవంబరు 16: నిత్యవసర సరుకులు నుండి విద్యుత్ బిల్లులు మొదలుకుని పెట్రోల్, డీజిల్, ఆర్టీసీ ఛార్జీలు పెంచి ప్రజల్ని పీక్కుతింటున్నారని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నిమ్మక జయక్రిష్ణ వ్యాఖ్యానించారు. బుధవారం నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సీతంపేట మండలం పులిపుట్టి గ్రామ పంచాయతీలో ముకుందాపురం, సుందరయ్యగూడ, ఎంపలగూడ, రేగులగూడ, రేగులగూడకొలనీ, ఇప్పగూడలో జరిగిన కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రత్యేకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పరిశీలకులు కలమట సాగర్, నియోజకవర్గ మహిళా అధ్యక్షులు బిడ్డిక దమయంతి నాయుడు, రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి బిడ్డిక చంద్రరావు, మాజీ ఎస్టీకో - ఆప్షన్ సభ్యులు నూతన మండల అధ్యక్షులు సవరతోట ముఖలింగం, సర్పంచ్ బిడ్డిక నీలయ్య, బిడ్డిక మన్మధరావు, సవరభాజన్న, గేదల కాంతారావు, సర్పంచ్ సవర బాజన్న, బిడ్డిక స్వామినాయుడు, సవర సూర్యం, నిమ్మక కృష్ణ, ఐటీడీపీ కో-ఆర్డినేటర్ బిడ్డిక సోను, తిరుపతి, ఎద్దు శ్రీనువాసరావు, చంద్రశేఖర్, ఆరిక సువర్ణ, కూర్మాణారావు, మురళి, సవర ప్రభాకర్, కూర్మారావు, సింహాచలం, రాజకుమార్, మిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## కోవూరులో నరకాన్ని తలపిస్తున్న నియోజకవర్గ రోడ్లు : పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి



కోవూరు (చైతన్యరథం) నవంబరు 16: కోవూరులో రోడ్లు నరకాన్ని తలపిస్తున్నాయని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన రహదార్లు నాశనమైనా పట్టించుకునే అధికారులే లేరని, గత ప్రభుత్వంలో పంచాయతీ, ఆర్అండ్‌బీ రహదారులు దాదాపు రూ.200 కోట్లు ఖర్చు పెట్టి వేశామన్నారు. మూడున్నరేళ్లుగా స్థానిక ఎమ్మెల్యే కనీసం తట్టెడు మట్టి వేసిన పాపాన పోలేదన్నారు. గత ఏడాది వరదలు వచ్చి సరిగ్గా నేటికి ఏడాది గడిచిందని, అయినా రోడ్లు వేసిన పాపాన పోలేదన్నారు. నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించలేని ఎమ్మెల్యే అధికారంలోకి కొనసాగే అర్హత లేదన్నారు. అధికారులు, నాయకులకు దాసోహం అయిపోయి ప్రజా అవసరాలు మర్చిపోయి దోపిడీకి కొమ్ము కాస్తున్నారని దుయ్యబట్టారు. దాదాపుగా ప్రతీ గ్రామంలో రోడ్లు చిద్రం ఐపోయి ఉంటే ఎందుకు ప్రసన్న పట్టించుకోవడం లేదో అర్థం కాని పరిస్థితి ఉందనానరు. పేపర్లో మాత్రం చాలా పనులు మంజూరు అవుతాయి కానీ ఆచరణలో ఎక్కడా కనిపించడం లేదు ఎద్దేవా చేశారు. అధికారులు, ఎమ్మెల్యే మాతో వస్తే రోడ్లు ఎక్కడ ఎలా ఉన్నాయో చూపిస్తామని వెంటనే రోడ్లు మరమ్మతులు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.

# సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలి : బచ్చుల అర్జునుడు



గన్నవరం (చైతన్యరథం) నవంబరు 16: గన్నవరం నియోజకవర్గం ఉంగుటూరు మండలం నందమూరు, ఇందుపల్లి గ్రామాలలో గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ చైతన్య కార్యక్రమం నిర్వహించారు. గ్రామ చైతన్య కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసన మండలి సభ్యుడు బచ్చుల అర్జునుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ బలోపేతం చేయాలంటే దానికి మూల స్తంభాలు గ్రామ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులదేనని అధ్యక్షులు కార్యదర్శులు ప్రజలకు అనుసంధానంగా ఉంటూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలకు చేరవేస్తూ దుర్మార్గపు ప్రభుత్వాన్ని సాగనంపాలని సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలి అని తెలియజేసారు. మండల పార్టీ అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి గ్రామాలలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆరుమళ్ళ వెంకటకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆళ్ళ హనూక్, నూతక్కి బెనర్జీ, గుండేటి పోతురాజు, చల్లగుల్ల లక్ష్మీనారాయణ రావు, మండవ వరప్రసాద్, తుమ్మల ఉమా శివప్రసాదరావు, మెడసాని సీత రామయ్య , భోగం సురేష్, గుడ్డేటి సునీల్, దొక్కు భవాని, తుమ్మల రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# 59 గిరిజన గ్రామాలను ఐటీడీఏ పరిధిలో చేర్చాలి

● టీడీపీ నేతల డిమాండ్

ప్రత్తిపాడు (చైతన్యరథం) నవంబరు 16: రౌతులపూడి మండలం జలదాం నియోజకవర్గ గిరిజనుల ఆధ్వర్యంలో గిరిజన అవగాహన సదస్సు నిర్వహించారు. నియోజకవర్గంలో 59 గిరిజన గ్రామాలను ఐటీడీఏ పరిధిలో చేర్చాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన సదస్సుకు టీడీపీ నాయకులు పాల్గొని మద్దత్తు తెలిపారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడతూ... స్థానిక ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ అనక్తికర వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గంలో మైన్, ఇసుక ఏది కన్పించినా గంటలలో మాయం చేయడం ఎమ్మెల్యే ప్రత్యేకత అని వ్యాఖ్యానించారు. అనంతరం టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ... గిరిజనులు దశబ్దాలకు పైగా వారి హక్కులు కోసం పోరాడుతున్నారని, ఐటీడీఏ పరిధిలో ఉన్న మా ప్రాంత వాసులకే ఈ ప్రభుత్వం ఏమీ చేయటం లేదని, వైస్సార్సీపీ ప్రభుత్వంలో ఐటీడీఏ పరిధిలో చేరిన ఏ ప్రయోజనం ఉండదని వ్యాఖ్యలు చేశారు. గిరిజన ప్రాంతంలో మారు మూల ప్రాంతాలకు సైతం రోడ్లు వేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ మాట్లాడుతూ...



నియోజకవర్గంలో ఆయిల్, గుట్కా వంటి మాఫియా వ్యాపారం కూడా స్థానిక ఎమ్మెల్యే చేస్తున్నారని, గిరిజనులకు టీడీపీ అండదండగా ఉంటుందన్నారు. నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వరుపుల రాజా మాట్లాడుతూ... 2024లో రాబోయేది టీడీపీ ప్రభుత్వమేనని, అధికారంలోకి రాగానే 59 గ్రామాల ప్రజలు ఆకాంక్షను తీర్చే బాధ్యతన తాను తీసుకుంటానని అన్నారు. ఈ సదస్సులోనే గిరిజనులను ఐటీడీఏ పరిధిలో చేర్చే తీర్మానం నియోజకవర్గ టీడీపీ తరుపున చేస్తున్నట్లు రాజా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీసెల్ మాజీ అధ్యక్షులు మొట్టడం ప్రసాద్, నాలుగు మండలాల టీడీపీ అధ్యక్షులు, నియోజకవర్గ టీడీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో బాదుడే బాదుడు

పామర్రు (చైతన్యరథం) నవంబరు 16: పమిడిముక్కల మండలం పమిడిముక్కల గ్రామంలో జరిగిన బదుడే బాదుడు నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పమిడిముక్కల మండల పార్టీ కార్యదర్శి కొల్లూరు బాబ్జి, గ్రామ సర్పంచ్ ముల్లపూడి సునీత, సుబ్రహ్మణ్యం, మద్రివాడ సర్పంచ్ వంపుగడవల ఫ్రాన్సిస్,ఈమడబత్తిన వెంకటేశ్వరరావు, రావి మధుశోధనరావు, పరసా సెల్విబాబు, తోడేటి మూతయ్య, మైనేని నరేంద్ర, పచ్చిపాల వెంకటేశ్వరరావు, బోలెం లక్ష్మి నారాయణ, గోపాలకృష్ణ, డొప్పలపూడి శంకర్రావు స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జగన్‌రెడ్డి అసమర్థత వల్లే రాష్ట్రం మరో ముప్పై ఏళ్లు వెనక్కి

● రాయదుర్గంలో బాదుడే బాదుడు



రాయదుర్గం (చైతన్యరథం) నవంబరు 16: జగన్మోహన్ రెడ్డి అసమర్థత వల్లే రాష్ట్రం మరో ముప్పై ఏళ్లు వెనక్కి వెళ్లిందని పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు విమర్శించారు. బుధవారం సాయంత్రం రాయదుర్గం పట్టణంలోని 3వ వార్డులో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి వైఫల్యాలను కరపత్రాల రూపంలో ఇంటింటికి పంపిణీ చేశారు. జగన్‌రెడ్డికి పాలనపై అవగాహన లేకపోవడం వల్లే రాష్ట్రంలో అభివృద్ధి జరగడం లేదన్నారు. రాష్ట్రంలో ప్రజలకు సక్రమంగా సంక్షేమ పథకాలు అందాలన్నా.. అభివృద్ధి జరగలన్నా ఈ రాష్ట్రానికి మరలా చంద్రబాబు నాయకత్వం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంపద సృష్టించే వాడే నాయకుడు

● ఎం.ఎమ్ కొండయ్య



చీరాల (చైతన్యరథం) నవంబరు 16: సంపద సృష్టించేవాడు నాయకుడౌతాడాని ఉన్న సంపదను దుబార ఖర్చు చేసేవాడు నాయకులు కాలేరని టీడీపీ ఇన్‌చార్జి ఎం.ఎమ్ కొండయ్య వ్యాఖ్యానించారు. బుధవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ పని అయిపోయిందని వైసీపీ నాయకులు అంటున్నారని మీరు చేసే సంక్షేమ కార్యక్రమాలు ఎంతమంది పేదలకు అందుతుందో ఆలోచించుకోవాలని అన్నారు. చీరాలలోనే రేషన్ బియ్యం అక్రమంగా తరలిపోతుందని,ఇసుకను ప్రాంతానికో రేటు పెట్టి అమ్మేసుకుంటున్నారని ఇది ఎవరికి తెలియనట్లు మసి పూసి మారేడు కాయ చేయాలనుకోవడం మీ అవివేకమని అన్నారు. మీకు తెలిసిందల్లా తెలుగుదేశం పార్టీ నాయకులను ఇబ్బంది పెట్టడమేనని ప్రజలకు మంచిచేయాలని ఆలోచన లేదని అన్నారు. తెలుగుదేశంలో గెలిచి టీడీపీ పని అయిపోయిందని అంటున్నారని వాస్తవానికి అయిపోయింది మీ పనని అన్నారు. మీరు, మీ పార్టీ చీరాలలో చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల వేటపాలెం మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.








తెలుగు మహిళ
# మాట మంతి

## మహిళ మదిలో మెదిలే ప్రశ్నలు

- పూటకో అత్యాచారం... దిశ చట్టం ఎక్కడ?
- తల్లికి, చెల్లికే రక్షణ లేదు... జగన్ పాలనలో పట్టపగలు మహిళకు రక్షణ ఉందా?
- ఆకాశాన్నంటిన గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు.. షాక్ కొడుతున్న కరెంట్ బిల్లు.. వైసిపి బాదుడే బాదుడు కి ఫుల్ స్టాప్ లేదా?
- చెత్త పై పన్నేసి కట్టక పోతే పెన్షన్, రేషన్ కట్ చేస్తామంటూ బెదిరించడం రాక్షస పాలన కాదా?
- అమ్మ ఒడి ని అర్ధ ఒడి చేసారు.. సదుపాయాల పేరుతో అమ్మఒడి లో కోతలు సబబేనా?
- 45 ఏళ్లకే ఆసరా అన్నారు... ఇచ్చారా?
- డ్వాక్రా సంఘాలకు ఇస్తానన్న వడ్డీ లేని రుణాలు ఇచ్చారా? స్త్రీ నిధి డబ్బు పక్కదారి పట్టించింది వాస్తవం కాదా?
- మద్యపాన నిషేధం పై మాట మార్చి.. మడమ తిప్పింది ఎవరు?
- విషం కంటే ప్రమాదమైన జే బ్రాండ్ మద్యాన్ని అమ్ముతూ మహిళల మెడలో పుస్తెలు తెంపేస్తుంది జగన్ రెడ్డి కాదా?

మన గొంతు.
మన వేదిక..
కదిలిరండి...






## సాక్షి పేపరు బిల్లు చెల్లించకపోతే వాలంటీర్ల జీతాల కట్!

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలో సాక్షి పేపరు బిల్లు చెల్లించని వాలంటీర్లకు జీతం నిలిపేయాలని, ఈ విషయం వారికి తెలపాలని కిందిస్థాయి సిబ్బందిని మండలస్థాయి అధికారి ఒకరు వాట్సప్‌లో ఆదేశించారు. మండలంలోని 'చింతలూరు, శరభవరం, చినశంకర్లపూడి, [illegible] ఉత్తరకంచి, దర్శవరం, గజ్జనపూడి, పెద్దిపాలెం గ్రామ వాలంటీర్లు సాక్షి పేపరు బిల్లు చెల్లించాల్సి ఉంది. వాలంటీర్లు పేపరు బిల్లు చెల్లించేలా గ్రామ కార్యదర్శులు తెలియజేయాలి. బిల్లు చెల్లించకపోతే వచ్చే నెల జీతాలు నిలిపేస్తామని తెలపాలి' అంటూ ప్రత్తిపాడు ఈవోపీఆర్డీ పేరుతో ఆడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.